ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
మంగళవారం 06, ఫిబ్రవరి 2024 16 పేజీలు



# ఆ డస్ట్.. శుభ్రం చేయండి

ప్రభాతవార్త ప్రభావంతో
కదులుతున్న డొంకలు
స్టోన్ క్రషర్ శ్యాండ్ వినియోగం సక్రమమేనా
ఎస్టిమేషన్లకు విరుద్ధంగా బిల్లులు చేసే వీలున్నదా
సత్తుపల్లి ట్రంక్‌లో తవ్వేకొద్దీ లొసుగులే
నేడు విజిలెన్స్ విచారణ

## సీతారామాలిఫ్ట్ సైట్‌లో అధికారుల హైరానా



సత్తుపల్లి/అశ్వారావుపేట : ప్రభాతవార్త : ఏముహూర్తాన సీతారామాలిఫ్ట్ మొదలెట్టారోగానీ.,అడుగడుగునా వివాదాలే. భూసేకరణ మొదలుకుని కాలువల నిర్మాణాలు, పర్యావరణ అనుమతులు.,ఇలా ఒకటి కాదు ప్రతీ విభాగంలోనూ విఘ్నాలే. అసలెందుకూ.,రాష్టవిభజనకు ముందున్న వైఎస్ సర్కార్ దుమ్ముగూడెం టెయిల్‌పాండ్ నుంచి మంజూరుచేసిన "రాజీవ్‌సాగర్" రుద్రంకోట పాయింట్‌లో గోదారిపై ఇన్‌టేక్‌వెల్ ద్వారా "ఇందిరాసాగర్" ఎత్తిపోతల పథకాల రూపురేఖలు మార్చేసిన కెసిఆర్ సర్కార్.,రూ.కోట్ల డబ్బుని వృధాచేసిందనే అపప్రద మూటగట్టుకున్నది. లక్ష్యాలు ఉదాత్తమేగానీ.,ఆచరణలో మాత్రం ఈ సీతారామా లిఫ్ట్ చాలా ఇబ్బందులు తెచ్చి పెడుతున్నది. నిర్మొహమాటంగా చెప్పుకోవాలంటే గడచిన ప్రభుత్వహయాంలో ప్రత్యేకించి నీటిపారుదల ప్రాజెక్ట్‌ల విషయంలో అన్నిస్థాయిల్లోనూ నిర్లక్ష్యం అవినీతి చోటుచేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. స్వయంగా రాష్ట ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమారే దుమ్మెత్తిపోశారు. ఈ క్రమంలో ప్రభాతవార్త కొద్దిరోజులుగా ఈ మెగా ఎత్తిపోతల నిర్మాణంలో సాగుతున్న వ్యవహారాలపై ప్రత్యేక కథనాలను అందిస్తున్న విషయం తెలిసిందే. ఈపరంపర రోజుకో మలుపు తిరుగుతున్నది.

2 లో..

భవిష్యత్తు అవసరాలకు సరిపడా..

# కళాశాలను నిర్మించాలి

-రూ.108కోట్లతో కళాశాలకు కొత్త భవనాలు
-మరో 100 సీట్లకు సరిపడా వసతులు కల్పించాలి
-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



2 లో..

ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి: రానున్న రోజుల్లో ఖమ్మంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాలకు ప్రస్తుతం ఉన్న భవనాలతో పాటు రూ.108 కోట్లతో విభాగాలకు అవసరమైన నూతన భవనాలు నిర్మించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఖమ్మం నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి అక్కడ ఉన్న వసతులు, స్థల విస్తీర్ణం తదితర అంశాలను సమీక్షించారు. వైద్య కళాశాల సందర్శన అనంతరం ఆయన ఖమ్మంలోని పలు డివిజన్‌లలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వైద్య కళాశాల సందర్శన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో

# ఇల్లెందులో వీగిన అవిశ్వాసం

-చక్రం తిప్పిన కోరం కనకయ్య
-1/3లేకపోవడంతో కౌన్సిల్ సమావేశం రద్దు
-సిపిఐ కౌన్సిలర్‌ను బలవంతంగా పట్టుకెళ్లిన ఆపార్టీ నాయకులు
-బీఆర్ఎస్ కౌన్సిలర్‌ను తీసుకెళ్లిన కోరం
-ఫలితంగా వీగిపోయిన అవిశ్వాసం
-కాంగ్రెస్ ఉనికిని చాటిన కోరం కనకయ్య

ఇల్లెందు,ప్రభాతవార్త ఉత్కంఠకు తెరపడింది. ఇల్లెందులో అవిశ్వాసం వీగిపోయింది. అందరూ అనుకున్నట్టు ఇల్లెందు మున్సిపల్ చైర్మెన్ గద్దెదిగుతడని అందరూ భావించారు. సీన్ రివర్స్ అయ్యింది. నిన్నటి వరకు క్యాంపులో 17 మంది కౌన్సిలర్‌లు మకాం వేశారు. ఇల్లెందు మున్సిపల్ కార్యాలయంకు వచ్చేసరికి ఒక్క

2వ పేజీలో...

# యమ డేంజర్

భద్రగిరిలో ట్రా"ఫికర్"
తరుచూ రోడ్డు ప్రమాదాలు
నేలకొరుగుతున్న యువత
తాజాగా మరొకరు మృతి
కొంపముంచుతున్న మితిమీరిన వేగం
ఆక్రమణలో ఫుట్‌పాతులు

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రగిరి రహదారులు రక్తసిక్తమవుతున్నాయి...! నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి...! ఇంటి నుంచి బయటకు వస్తే మళ్ళీ క్షేమంగా ఇంటికి చేరుతామా అన్న గ్యారెంటీ లేకుండా పోయింది ...! మితిమీరిన వేగం యువతను అనంతలోకాలకు చేరుస్తోంది ..! మితిమీరిన వేగమే కొంప ముంచుతోంది ..! పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి ఉన్న ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు లోనయ్యాయి ..! నడి రోడ్డుపైనే వాహనాలు నిలిపిస్తున్నాయి ..! భద్రాద్రిలో ట్రాఫిక్ పద్మవ్యూహాన్ని తలపిస్తుంది ..! ఇందుకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం ...



2 లో..

# ఆ డస్ట్ శుభ్రం చేయండి

**(మొదటి పేజీ తరువాయి..)**

తాజా వార్త ఏమంటే సత్తుపల్లి- అన్నపురెడ్డిపల్లి మండలాల సరిహద్దు అటవీప్రాంతంలో నడుస్తున్న కాలువ పనుల వద్ద సోమవారం సాయంత్రం ఓ కీలక అధికారి హడావిడి చేసినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఇంతకీ విషయం ఏమంటే మంగళవారం ఇక్కడ అత్యవసర సందర్శన ఉన్నదని, పై అధికారులు చెకింగ్‌కి వస్తున్నారని సైట్‌లోని వారిని హెచ్చరించారట. ఎట్టిపరిస్థితుల్లోనూ "డస్ట్" కనిపించడానికి వీల్లేదని ఆదేశించినట్లు తెలిసింది. ఈ డస్ట్ ఏమిటా అని ఆరాతీస్తే "తీగలాగితే డొంక" కదిలి మరెన్నో విషయాలు బయటపడ్డాయి. వీళ్ళు చాలాకాలంగా స్టోన్‌క్రషర్ శ్యాండ్‌నే సివిల్ పనులకు వాడుతున్నట్లు బహిర్గతమైంది. కాలువల తవ్వకాలప్పుడు భూమిలో లభ్యమైన రాళ్ళని సమీకరించి ఏకంగా ప్రత్యేక క్రషరే పెట్టేశారట. ఈ భాగోతం చాలాకాలంగా నడుస్తున్నట్లు తాజాగా వెల్లడైంది. ఇంకేముంది గోదారి ఇసుకతో పని లేదు. ఇంచక్కా మనచేతుల్లో రాళ్ళే.,ఎప్పుడంటే అప్పుడు మిషన్‌లో నలిపేసి దాన్నుంచి ఇసుక తీసి పబ్బం గడిపేయవచ్చు. జూలూరుపాడు సమీపంలోనే భారీ కార్ఖానా పెట్టి లాగించేస్తున్నారట. పనిలోపనిగా టన్నెల్‌ని తొలుస్తున్నప్పుడు వచ్చే రజన్‌ని కూడా వీళ్ళు వదలట్లేదని చెబుతున్నారు.

**గోదావరి ఇసుక లేనేలేదు:**

నిజానికి ఇప్పటికే చాలాసార్లు చెప్పుకున్నట్లుగా.,సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ఖచ్చితంగా గోదావరి ఇసుకనే వాడాలని ఎస్టిమేట్ చేశారు. కాగా కొద్దిరోజులుగా అది అందుబాటులో లేదు. ఉన్నా ఇన్నాళ్ళూ ఆవైపు చూడలేదని రూఢీగా రుజువవుతున్నది. క్రషర్ శ్యాండ్‌తోనే కథ నడుపుతున్నారు. ఐతే ఈ మెటీరియల్ ని కూడా వాడవచ్చని ప్రభుత్వాలు అనుమతులిస్తున్నాయి. కాకపోతే దాన్ని ముందుగా సాంకేతికంగా పరీక్షలు చేసిన తరువాత మాత్రమే అర్హత వస్తుంది. ఇక్కడే ట్విస్ట్ ఉన్నది. లీడ్‌లో ఇచ్చినదానికి విరుద్ధంగా తాము గోదావరి ఇసుకకు ప్రత్యామ్నాయంగా క్రషర్ శ్యాండ్‌ని వాడుతున్నట్లు ఇరిగేషన్ ఉన్నతాధికారులు ప్రభుత్వానికి అధికారికంగా తెలియపరిచారా. తద్వారా సర్కార్ అనుమతి తీసుకున్నారా.,అనేది ఇక్కడ ప్రధానం. ఎందుకంటే ఎవరిష్టంవచ్చినట్లు వాళ్ళు నిర్ణయాలు తీసేసుకుని అంచనాలకు నిప్పుపెట్టేయడం వీలుకాదు. ప్రతీ దానికీ ఓ పద్ధతీపాడూ ఉంటాయి. మరి ఇలాంటి పోకడలవల్లనే కదా మహానదిమీది కాళేశ్వరం కుంగింది. అందుకనే తెలంగాణా ఇరిగేషన్ అంటేనే అందరికీ లోకువైపోయింది. వీళ్ళని చూస్తే అన్నీ అనుమానాలే వస్తున్నాయి. చూడబోతే ఇది చాలా పెద్దస్థాయి అక్రమమయ్యేలా ఉన్నది. ఇంతకుముందే పలుమార్లు చెప్పినట్లుగా దుమ్ముగూడెం నుంచి పాలేరుదాకా ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కి సంబంధించి అన్నికోణాల్లోనూ వార్తలను అందించడం జరుగుతుంది. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే మంగళవారం సైట్‌ని సందర్శించబోతున్నది విజిలెన్సేనేమో అనే సందేహాలున్నాయి. వార్త కథనాలకు రాజధాని స్పందించిందని, పెద్దఎత్తున విచారణ జరుగబోతున్నదని తెలుస్తున్నది. చూద్దాం ఎలాంటి పర్యవసానాలు చోటుచేసుకుంటాయో.

# యమ డేంజర్ ...!

**-భద్రగిరిలో ట్రా"ఫికర్"**

భద్రాచలం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం. ఇక్కడికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలి వస్తుంటారు. ఈ క్రమంలో రద్దీ ఏర్పడుతోంది. దీనితో పాటు పట్టణంలో నెలకొన్న పరిస్థితులు కూడా ట్రాఫిక్ సమస్యలను తీసుకువస్తున్నాయి. నిత్యం ఏదో ఒక మూల రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. మితిమీరిన వేగం పలువురి ప్రాణాలను హరించివేస్తుంది. అధికంగా యువత రోడ్డు ప్రమాదాల భారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో అనేక రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుని ఎంతో మంది ప్రాణాలు కోల్పోగా మరికొంత మంది క్షతగాత్రులయ్యారు. ఇదిలా ఉంటే తాజాగా సోమవారం చర్ల రోడ్డులో కేఎన్ఆర్ మార్ట్ ఎదురుగా ఘోర రోడ్డు ప్రమాదం సంబవించింది. ఈ ఘటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక మండలం నల్లకుంట గ్రామానికి చెందిన తెల్లం భద్రయ్య (22) అక్కడిక్కడే మృతిచెందాడు. కాగా భద్రాచలం భగవాన్‌దాస్ కాలనీకు చెందిన తిరుపతమ్మ రెండు కాళ్ళు సైతం ఈ రోడ్డు ప్రమాదంలో కోల్పోవడం జరిగింది. మితిమీరిన వేగమే ఇక్కడ జరిగిన రోడ్డు ప్రమాదానికి కారణమని సీసీ పుటేజీలను చూస్తే అవగతమైంది. పట్టణంలోని చర్ల రోడ్డులో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల కాలంలో 10కు పైగా రోడ్డు ప్రమాదాలు ఈ రోడ్డులో జరిగాయంటే ప్రమాదాల తీవ్రతను అర్ధం చేసుకోవచ్చు. ఐటిడిఏ రోడ్డు, డిగ్రీ కళాశాల రోడ్డులో సైతం తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురవ్వడంతో రోడ్డుపైనే వాహనాలు దర్శనమిస్తున్నాయి. పార్కింగ్ స్థలం లేకపోవడం ప్రమాదాలకు కారణంగా నిలిస్తోంది. అంతేకాకుండా చిన్న పిల్లలు సైతం ఇద్దరు, ముగ్గరు ఎక్కి వాహనాలను తోల్తుండడం గమనార్హం. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కూడా పట్టించుకోకుండా వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. పరిమితికి మించిన లోడ్‌తో ఇసుక, జామాయిల్ కర్ర వాహనాలు నడుపుతున్నారు. ఇటీవల అంబేద్కర్ సెంటర్‌లో అధిక లోడ్‌తో జామాయిల్‌కర్ర తోల్తున్న ట్రాక్టర్ తిరగబడింది. ఆ సమయంలో సమీపంలో ఎవ్వరూ లేరు కాబట్టి పెద్ద ప్రమాదం తప్పింది. అధిక లోడ్‌తో వాహనాలు తిరుగుతున్నప్పటికి ఎందుకు వాటిని కంట్రోల్ చేయడం లేదో అర్ధం కావడం లేదు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న కొన్ని ట్రాక్టర్‌లు మితిమీరిన వేగంతో నడుపుతున్నారు. పట్టణంలోని పలు కాలనీల్లో నిత్యం ఇదే తంతు జరుగుతుండడంతో కాలనీ వాసులు కూడా బెంబేలెత్తుతున్నారు. ఇలా అక్రమ ఇసుక వాహనాలు విచ్చలవిడిగా తిప్పుతున్నా వాటిని ఎందుకు అదుపులోకి తీసుకోవడం లేదన్నది కూడా ప్రశ్నార్ధకమే. ఫుట్ పాతులు ఆక్రమణకు గురయ్యారని పలువురు నెత్తి, నోరు కొట్టుకుని నినదించినా సంబంధిత శాఖ అధికారులు సైతం గమ్మగా ఉండడం శోచనీయం. పాతకూరగాయల మార్కెట్ సెంటర్, బ్యాంకు సెంటర్, యూబీ సెంటర్, బస్టాండ్ సెంటర్,తాతగుడి సెంటర్‌లో ట్రాఫిక్ మరింత అస్తవ్యస్తంగా మారింది. దానిని కంట్రోల్ చేసే నాధుడే కరువయ్యాడన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. లేదంటే పెద్ద ఎత్తున రోడ్డు ప్రమాదాలకు అవకాశం లేకపోలేదు. భద్రాచలంలో గతంలో కంటే జనాభా భాగా పెరిగింది. జనసంచారం కూడా పెరిగింది. ఈ క్రమంలో ట్రాఫిక్‌ను పూర్తి స్థాయిలో కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉంది. మరికొన్ని చోట్ల ట్రాఫిక్ నియంత్రణ బోర్డులు పెట్టాల్సి ఉంది. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల వద్ద ఈ జాగ్రత్తలు తప్పనిసరి. ట్రాఫిక్ అవుట్‌పోస్టుల వద్ద ట్రాఫిక్ పోలీసులను మోహరింపచేసి వాహనాల స్పీడ్‌ను నియంత్రించాల్సిన అవసరం ఉంది. ఆకతాయిల ఆగడాలు సైతం రోజురోజుకు రెట్టింపు అవుతున్నాయి. పోటీలు పడి మరి వాహనాలను వేగంగా నడుపుతున్నారు.ఇదేంటని అడిగిన వారిపై విరుచుకుపడుతున్నారు. ఐటిడిఏ రోడ్డులో మద్యంప్రియుల హడావుడి అంతా ఇంతా లేదు. నడి రోడ్లపైనే మద్యం సేవిస్తున్నారు. వాహనచోదకులు, మహిళలు పడరాని పాట్లు పడుతున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు భద్రాద్రిలో ట్రాఫిక్ సమస్యను గుర్తించి పరిష్కారం దిశగా చర్యలు చేపడతారని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఇల్లెందులో వీగిన అవిశ్వాసం

**(మొదటి పేజీ తరువాయి..)**

సీపీఐ, బీఆర్ఎస్ కౌన్సిలర్‌ను తప్పుకున్నారు. ఒక్కమాటలలో చెప్పాలంటే సీపీఐ కౌన్సిలర్‌ను ఆపార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయంలో అడుగు పెట్టనివ్వలేదు. బీఆర్ఎస్ కౌన్సిలర్ కొక్కు నాగేశ్వర్‌రావును ఎమ్మెల్యే కోరం కనకయ్య తీసుకెళ్లారు. కోరం పూర్తి లేకపోవడంతో కలెక్టర్ ఆర్డీవో కౌన్సిల్‌ను వాయిదా వేశారు. మొదటి నుంచి ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్‌పై తీవ్ర వ్యతిరేకత ఉంది. కౌన్సిలర్‌లు ఆయన తీరును ప్రతి కౌన్సిల్‌లో ఎండగట్టేవారు. ఇంకా చెప్పాలంటే ఎవ్వరిని లెక్కచేసేవారు కాదు. ఆయా వార్డుకెళ్లిన మున్సిపల్ ఛైర్మెన్ ఎవ్వరికి చెప్పకుండానే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేవారు. ఇది మొదటి నుంచి కౌన్సిలర్‌ల ఆరోపణ. నాలుగు సంవత్సరాలు పూర్తికావడంతో అవిశ్వాసానికి కౌన్సిల్ మొగ్గుచూపంది. మొత్తం 24 వార్డులలో 19 మంది మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుకు వ్యతిరేకంగా ఉన్నారు. 4 సంవత్సరాలు పూర్తి కావడంతో అవిశ్వాసానికి తెరలేపారు. అవిశ్వాసం నెగ్గుతారనే చర్చజరిగింది. దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుపై అనేక వ్యతిరేక ఆరోపణలు ఉండటంతో కౌన్సిలర్‌లంతా ఏకతాటిపై తెలిసింది. వ్యతిరేకంగా ఉన్న 19 కౌన్సిలర్‌లలో 17 మంది క్యాంపుకు వెళ్లారు. 17 మంది కౌన్సిలర్‌లు ఉంటేనే అవిశ్వాసాన్ని ఏర్పాటు చేస్తారు. 15 మంది కౌన్సిలర్‌లు మాత్రమే ఉండటంతో కౌన్సిల్‌ను రద్దు చేశారు. సీపిఐ కౌన్సిలర్ రవిని బలవంతగా పట్టుకెళ్లడం, ఒకగాని ఒక సందర్భంలో ఆ పార్టీ కార్యకర్తలు కౌన్సిలర్‌పై దాడికి సిద్ధమయ్యారు. సిపిఐ నాయకుడు సాబీర్ పాషా ఆధ్వర్యంలో ఈ తతంగం చోటుచేసుకుంది. ఒక మరో బీఆర్ఎస్ కౌన్సిలర్ కొక్కు



నాగేశ్వర్‌రావును ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య భుజాన చేయివేసుకుని పక్కకు తీసుకెళ్లారు. అప్పుడే బీఆర్ఎస్ కేల్‌ఖతం దుఖాణం బంద్ అయ్యింది.

**మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ సమక్షంలోనే**

మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ సమక్షంలోనే ఈ నాటకీయ పరిణామాలు చేటుచేసుకున్నాయి. ఏకతాటిపై ఉన్న 17 మంది కౌన్సిలర్‌లను మున్సిపల్ కార్యాలయానికి పంపించడంలో విఫలమ య్యారు. నెల రోజుల నుంచి క్యాంపులో ఉన్న కౌన్సిలర్‌లంతా ఏకతాటిపై ఉన్నప్పటికీ వారి ఆశ ఫలించలేదు. నిజానికి చెప్పాలంటే ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావును దించేందుకు అందరూ కంకణం కట్టుకున్నారు. ఇటీవల పరిణామాలు మారాయి.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలువురితో మాట్లాడినా ఫలించలేదు. మేమంతా గెలిచాక కాంగ్రెస్ కండువా కప్పుకుంటామని చెప్పినా ససేమీరా అన్నారు. వాస్తవానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోరం కనకయ్యలు ప్రోద్భలంతోనే అవిశ్వాసం వీగిపోయిందనేది సర్వత్రా చర్చ. సార్వత్రిక ఎన్నికల ముందు మున్సిపల్ ఛైర్మెన్ వ్యూహంలో భాగంగా ఈ నేపథ్యంలో ఆయనకు ఇచ్చిన హామీ మేరకు మంత్రి పొంగులేటి, కోరం కనకయ్య అవిశ్వాసం వీగిపోయే విధంగా ప్రణాళికను రూపొందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అవిశ్వాసన్ని అసమ్మతి కౌన్సిలర్లు నెగ్గుతారని చర్చజరిగినా పరిస్థితులు మారిపోయాయి. ఆ పరిణామాలన్నింటికీ బీటలువారాయి.



**ఫలించిన కోరం ఎత్తుగడ**

తనను నమ్మి కాంగ్రెస్‌లో చేరిన దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావును వెనుకేసుకొచ్చారు. ఛైర్మెన్‌గా ఆయన మీద తీవ్ర వ్యతిరేకత ఉన్నా కాంగ్రెస్ పార్టీని నమ్మొకొని వచ్చారని కండువా కప్పారు. ఫలితంగా తనను నమ్ముకున్న వాళ్లను వదిలి పెట్టేది లేదని నిశ్చయించుకున్నారు. అసమ్మతి వాదులు ఎంతమైందైన ఉన్నప్పటికీ మున్సిపల్ ఛైర్మెన్‌కు అండగా నిలిచారు. చివరకు మున్సిపల్ కార్యాలయంలో జరిగిని విశేషాలేంటంటే.. కొత్తగూడెం ఆర్డీవో శిరీష ఉత్కంఠం నేపథ్యంలో ఇల్లెందుకు చేరుకుని కౌన్సిల్ సమావేశాన్ని ప్రారంభించారు. అవిశ్వాసానికి సరైన కోరం లేదని అర్ధగంట సమావేశాన్ని కల్పించారు. తిరిగి కౌన్సిల్ సమావేశానికి బీఆర్ఎస్ కౌన్సిలర్‌లకు అర్ధగంట సమయాన్ని కేటాయించారు. ఐనప్పటికీ కోరం పూర్తికాకపోవడంతో సమూవేశాన్ని వాయిదా వేశారు. దీంతో సమూవేశాన్ని వాయిదా వేశారు. దీంతో ఇల్లెందు మున్సిపల్ కార్యాలయం చుట్టపక్కల అవిశ్వాసం నేపథ్యంలో అన్నిపార్టీ నాయకులు, కార్యకర్తలు ఏంజరుగుతుందో ఉత్కంఠగా చూశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ అక్కడే ఉండటంతో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు అనుకూలంగా నినాదాలు చేశారు. అదే విధంగా సీపిఐ కౌన్సిలర్ రవిందర్‌ను ఆ పార్టీ నాయకులు పార్టీ కార్యాలయానికి తీసుకెళ్లారు. దీంతో మరో ఏడాది పాటు డీవీనే మున్సిపల్ ఛైర్మెన్‌గా కొనసాగే అవకాశముంది.

# భవిష్యత్తు అవసరాలకు సరిపడా కళాశాలను నిర్మించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

పెట్టుకొని వైద్యశాల నిర్మాణం చేయాలని అన్నారు. కళాశాల స్థలం, వసతుల కల్పన తదితర అంశాలపై సిబ్బందిని ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌తో కలిసి వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రికి దగ్గరగా ఉందని, నూతన కలెక్టరేట్ నిర్మాణం జరిగినందున, పాత కలెక్టరేట్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల, ఏర్పాటు చేశారన్నారు. రూ.10కోట్లతో పాత కలెక్టరేట్‌కు రెన్నోవేషన్ పనులు, వసతులు కల్పించి మొదటి సంవత్సరం తరగతులు వైద్య విద్యార్ధులకు తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే సంవత్సరం మరో వంద మంది విద్యార్ధులు రానున్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే కొత్త విద్యార్ధులతో సహా అందరికీ అన్ని విధాలుగా వసతులు కల్పించడానికి సౌకర్యవంతంగా కళాశాల ఉందా లేదా అనే విషయాలపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మంచి కళాశాలకు కావాల్సిన వసతులన్ని ఉండాలి కాబట్టి కలెక్టర్, వైద్య కళాశాల అధికారులు మాట్లాడి, రాబోయే తరాలకు అన్ని వసతులతో మంచి వైద్య కళాశాల అందించేందుకు కార్యాచరణ చేయాలన్నారు. ప్రస్తుతం పాత భవనంలో తరగతులు జరుగుచున్నాయని, కొత్త భవనాలకు స్థలాన్ని పరిశీలించి, తదుపరి నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు సంబంధించి, అన్ని వివరాలు తెలుసుకోవడానికి క్షేత్ర పరిశీలన చేసినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాములు నాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.సరిత, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్యామ్ ప్రసాద్, వైద్య శాఖ ఈఈ ఉమామహేశ్వరరావు, కళాశాల వివిధ విభాగాల అధికారులు డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్, డాక్టర్ బి.బాబు రత్నాకర్, డాక్టర్ రాథోడ్ వినాయక్, డాక్టర్ ఎం.రాధిక, డాక్టర్ బి.దివ్యదర్శిని, డాక్టర్ డి.చండిప్రియ, డాక్టర్ జి.కరిష్మ, ఆర్ఎంఓలు డాక్టర్ బి.అమర్‌సింగ్, డాక్టర్ బి.రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

# I8 మందిపై కేసు నమోదు

**ఖమ్మం టూ టౌన్ ఎస్సై బాలకృష్ణ**

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త

ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఆవరణలో జరిగిన దాడి ఘటనలో మొత్తం 18మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం కేసు వివరాలు వెల్లడించారు. ఖమ్మం రూరల్ మండల పరిధిలో ఈ నెల 3న రాత్రి కోదాడ క్రాస్ రోడ్ సమీపంలోగల ఓ దాబాలో బిల్లు డబ్బులు చెల్లించే క్రమంలో దాబా నిర్వాహకులతో ఖమ్మం నగరానికి చెందిన అల్లరి మూకతో వివాదం మొదలై అక్కడే ఉన్న తెల్దారుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులపై దాడులకు పాల్పడ్డారన్నారు. ఈ ఘర్షణలోగాయపడిన తెల్దారుపల్లికి చెందిన ఇనుప రాంబాబాను జిల్లా ప్రధాన ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స చేయిస్తున్నారని తెలిపారు. గాయపడిన వ్యక్తిని పరామర్శించేందుకు తెల్దారుపల్లి గ్రామానికి చెందిన వినోద్, మహేష్, కాళీచరణ్, సాయి గోవర్ధన్, ఉదయ్ ప్రభుత్వాస్పత్రికి వచ్చి తిరిగి వెళ్తున్న వారిపై నెహ్రూనగర్, రేవతి సెంటర్, ముస్తఫానగర్, ధంసలాపురం, కొతూతఉ్ర తదితర ప్రాంతాలకు చెందిన అల్లరి మూక కర్రలు, రాళ్లతో దాడి చేశారన్నారు. ఈ ఘటనలో వినోద్, మహేశ్, కాళచరణ్‌లకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. దాడులను అడ్డుకోబోయిన ఖమ్మం రూరల్ ఎస్సై సురేష్‌పై సైతం దాడి చేశారని తెలిపారు. దీనిపై నెల్లూరి వినోద్ ఫిర్యాదు మేరకు 18 మందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. దాడిని అడ్డుకునేందుకు విధి నిర్వహణలో ఉన్న ఖమ్మం రూరల్ ఎస్సై సురేష్ ప్రయత్నించగా అతనిపై కూడా దాడిచేసి గాయపరిచారని ఎస్సై సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. అరెస్టయిన వారిలో కొల్లి ఉదయ్, కుమ్మరి విజేత, పగిడికత్తుల ప్రశాంత్, పేర్నాగి ఉపేందర్, డుంగ్రోత్ హస్సియన్, కొల్లి అభినయ్, చిలపాక వినయ్, మంద సుబ్రహ్మణ్యం, బుడిగ అశోక్, గుజులూరి వినోద్ కుమార్, లింగపోగు దిలీప్ ఉన్నారు.

# వనాన్ని తలపిస్తున్న గ్రీన్ భద్రాద్రి

-వరంగల్ స్పెషల్ కలెక్టర్(భూ సేకరణ) వై.వీ.గణేష్

భద్రాచలం, ప్రభాతవార్త:

సోమవారం భద్రాచలం వచ్చిన గ్రీన్ భద్రాద్రి ఫౌండర్ సభ్యులు, స్పెషల్ కలెక్టర్(భూసేకరణ) వరంగల్ వారు గ్రీన్ భద్రాద్రి 2012 నుంచి చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించి, గత 13 సంవత్సరాలలో నాటిన మొక్కలన్నీ పెద్ద చెట్లుగా మారాయని, గ్రీన్ భద్రాద్రి సంస్థని అభినందిస్తూ కాంక్రీట్ జంగిల్‌గా ఉన్న భద్రాచలాన్ని పచ్చని భద్రాద్రిగా మార్చిన ఘనత గ్రీన్ భద్రాద్రికి సాధ్యమైందని, ఎక్కడ చూసిన గ్రీన్ భద్రాద్రి వారు నాటిన మొక్కలే కనిపించడం చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో పర్యావరణహితమైన కార్యక్రమాలు మరింత ఉత్సాహంతో చేపట్టాలని అభిలాషించారు. గ్రీన్ భద్రాద్రి వారికి మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి



అధ్యక్షులు బెల్లంకొండ రాంబాబు, కార్యదర్శి శ్రీరంగం సంపత్, కోశాధికారి విష్ణు, మొలకల సుబ్రహ్మణ్యం, జి.ఎస్ శంకర్‌రావు, ఫౌండర్ సభ్యులు బొలిశెట్టి రంగారావు, జి.రాజారెడ్డి, టి.సిద్ధులు, కె.అబ్రహాం, హన్మకొండ అటవీ శాఖ అధికారి కె.రమేష్, ఖమ్మం ఎకో క్లబ్ సభ్యులు కె.రామచంద్రరావు, టి.వి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలో సోమవారం చిమాల్పాడు గ్రామంలో డా.తెల్లంవెంకట్రావు యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4 మండలాల స్థాయి క్రికెట్ టోర్నీని స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సోయం రాజారావు, కార్యదర్శి పోలిన లంకరాజు, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాసరెడ్డి, చర్ల మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, మండల నాయకులు చింత నాగబాబు, ఈర్ని కృష్ణమోహన్, అధికార ప్రతినిధి ఇరసవడ్ల రాము, పోలిన రాముడు, ఇర్ప వసంత్, మండల సహాయ కార్యదర్శి అలం ఈశ్వర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాలపు నాగరాజు, బీసీ సెల్ అధ్యక్షుడు దొడ్డి సూరిబాబు, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, కార్యదర్శి శేఖర్, మండల యూత్ అలవల బాలు, బోళ్ల వినోద్, అరుణ్, సృజన్,బాలు, సాయి ,చిమాలపాడు యూత్ పవన్, షారూఖ్, వినోద్, దబ్బా సమ్మయ్య, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న నాటిక

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :




భద్రాద్రి కళాభారతి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న నాటకోత్సవాల్లో భాగంగా సోమవారం గుంటూరు కొలకలూరు వారు ప్రదర్శించిన కౌసల్య సుప్రజ రామ నాటిక ఆకట్టుకుంది. ఈ నాటికలో పాత్రదారుడు అభినయం వీక్షించిన స్థానికులు మంత్ర ముగ్ధులయ్యారు. నాటిక ఆద్యంతం ఆలోచించే విధంగా సాగింది. అనంతరం జంగిరెడ్డి, సునీతలు ప్రదర్శించిన ఆటపాట, డ్యాన్స్ ఆకట్టుకుంది. ప్రముఖ సినీ నటుడు పృధ్వీకి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో భద్రాద్రి కళాభారతి అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్, నిర్వహ కులు అల్లం నాగేశ్వరరావు, నర్సింహారావు, పాల్గొన్నారు.

## ప్రజానాయకులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఖమ్మంలో ప్రజా నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథ మాస్‌లైన్ మండల కార్యదర్శి సాయన్న డిమాండ్ చేశారు. మార్చి 3వ తేదీన మూడు విప్లవ పార్టీల ఐక్యత బహిరంగ సభను విజయవంతం చేయాలంటూ దుమ్ముగూడెం మండలంలోని రామచంద్రునిపేటలో ఆ పార్టీ నాయకులకు సోమవారం ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెచ్చెల కల్పన, శంకర్, వెంకటేశ్వర్లు, శ్రీను, రాముడు, చుక్కమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మూడు విప్లవ కమ్యూనిస్టు పార్టీలు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథ, సీపీఐ (ఎం.ఎల్) రెవెల్యూషన్, ఇన్స్‌ఏటీవ్, పీసీసీ సీపీఐ(ఎం.ఎల్) పార్టీలు ఒకే పార్టీగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్‌గా ఏర్పడి మార్చి 3న ఖమ్మంలో జరిగే బహిరంగ సభ ర్యాలీని విజయవంతం చేయాలని దుమ్ముగూడెం మండలంలోని చెరుపల్లిలోని ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో నాయకుడు కెచ్చెల రంగారెడ్డి పిలుపునిచ్చారు. మార్చి 3న భారీ ప్రదర్శన 4,5 తేదీలలో మహాసభలు జరుగుతాయని, జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో కెచ్చెల కల్పన, సాయన్న, కణితి నాగేష్, వీరస్వామి, నర్సింహా రావు, పార్వతి, నాగమణి, కవిత, శాంత, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి రూ.2లక్షల విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానికి ఖమ్మం జిల్లా పెనుబల్లి వాస్తవ్యులు హరిసాయిమణికంఠ అగ్రో ట్రాక్టర్స్ యాజమాన్యం తరుపున రూ.2లక్షల విరాళం సమర్పించారు. సోమవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబాకు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# నేరాలు-దారుణాలు

## మహిళ అదృశ్యం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



కూనవరం మండలానికి చెందిన బుజ్జాల దుర్గా భవాని అనే 20 సంవత్సరాల మహిళ సిద్ధార్థ వొకేషనల్ జూనియర్ అండ్ నర్సింగ్ కళాశాల భద్రాచలంలో నర్సింగ్ చదువు తుంది. కాగా సోమవారం కాలేజీకు వెళ్తానని తల్లిదండ్రులకు చెప్పి బస్‌లో భద్రాచలంకు వచ్చినప్పటికి నుండి కనపటటం లేదని తల్లిదండ్రులు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మహిళ ఆచూకీ తెలిసిన వారు 8712682106,9550849190 నెంబర్‌లను సంప్రదించాలని తెలియజేశారు.

## 8 పశువుల పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఉదయం ఫారెస్ట్ చెక్ పోస్ట్ భద్రాచలం వద్ద మధు ప్రసాద్ ఎస్ఐ, పోలీస్ సిబ్బంది వెహికల్ చెకింగ్ విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా, రెండు బొలెరో వాహనాలలో 8 పశువులు కుక్కునూరు మండలం పోలిపాక గ్రామం సరిహద్దు ప్రాంతాలలో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి, అదే పశువులను అధిక ధరలకు కొత్తగూడెంలో అమ్ముకోవుటకు రెండు వాహనాలలో నియమ నిబంధనలకు విరుద్ధంగా, పశువులకు ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టకుండా, ఒకదానిపై ఒకటి పడి ఉండి, కనీస ఆహార నీరు వసతి లేకుండా 8 పశువులను తరలిస్తుండగా పట్టుకొని విచారించి ముగ్గురు వ్యక్తులు అజ్మీరా సక్రు, గద్దం లక్ష్మణ్‌రావు, అన్నపురెడ్డి, శివప్రసాద్‌లపై కేసు నమోదు చేసి అట్టి పశువులను అన్నపూర్ణ గోశాల పాల్వంచకు తరలించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయలం


చర్ల, ప్రభాతవార్త ::

నేడు చర్ల మండలంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పట్టణంలో విద్యుత్ మరమ్మత్తులు సందర్భంగా పట్టణంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నోటిఫికేషన్ ద్వారానే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

-ఏవీఎస్‌పీ డిమాండ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను నోటిఫికేషన్ ద్వారానే నియమించాలని ఏఎస్పీ, ఏవీఎస్పీ డిమాండ్ అధ్యక్షుడు సోందె మల్లుదొర డిమాండ్ చేశారు. కళాశాలలో ఖాళీగా ఉన్న సిస్టం ఆపరేటర్, అటెండర్, స్వీపర్ వాచ్‌మెన్, తదితర ఉద్యోగాలను నోటిఫికేషన్ ద్వారా నియమించాలని, దొడ్డిదారిన నియమించిన ఉద్యోగులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం దుమ్ముగూడెం జూనియర్ కళాశాలను ఆ సంఘ కార్యకర్తలు సందర్శించి ఇటీవల చేపట్టిన నియామకాలపై ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బాడిశ నాగరాజు, వెంకటేష్, సోడి సాయి, చందు, భీమరాజు, వర్సా వీరు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులపై శ్రద్ధ వహించాలి

### -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం ప్రభాతవార్త:



వాతావరణం మార్పు, ఉదయం పూట పొగ మంచు ప్రభావం వలన దట్టంగా పొగ మంచు ఏర్పడడంతో ఆశ్రమ పాఠశాల గురుకులలో పరిసరాలు కనపడక, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించే అవకాశం ఉన్నందున ఆశ్రమం పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున, వారు బయటికి రాకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులపై ఉందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో సమర్పించిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్‌లో అన్లైన్‌లో నమోదు చేసి, విడతల వారీగా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్‌ఓ సురేష్ బాబు, డిటిఆర్‌ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏపీవో పవర్ మునీర్ పాషా, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఆర్‌సిఓ గురుకులం వెంకటేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎన్‌జీవోస్ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలోని టీఎన్‌జీవోస్ కార్యాలయంలో సోమవారం టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్కా నరసింహారావు, అసోసియేట్ అధ్యక్షుడు కటుకూరి నాగభూషణం ఆధ్వర్యంలో టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల చేతుల మీదుగా చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి అమరనేని రామారావు, చైతన్య భార్గవ్‌లు మాట్లాడుతూ.. ఉద్యోగులు అన్నివేళలా ప్రభుత్వానికి అండదండలుగా ఉండాలని, తద్వారా అటు ప్రజలకి, ఇటు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ విస్తృతస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందజేయడంలో ప్రధాన భూమిక ఉద్యోగులు పోషిస్తారని, అట్టి బాధ్యతను అన్ని వేళలా ఉద్యోగులు నిర్వర్తించడం ఎంతో గర్వకారంగా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గగ్గురి బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు గాంధీ లింగమూర్తి, కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, మబ్బు ప్రసాద్, రామారావు, అపర్ణ, అంజిబాబు, క్రాంతి, పుల్లారావు, పాపారావు, పాషా, శంకర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన బి.ఎడ్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా డాక్టర్ వీరు నాయక్ నియామకం

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం ఐటీడీఏ, గిరిజన సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించబడుతున్న గిరిజన బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ వీరు నాయక్‌ను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ సోమవారం నియమించారు. గిరిజన సంక్షేమ శాఖలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో 31 సంవత్సరాలుగా పనిచేస్తున్న డాక్టర్ వీరు నాయక్ గతంలో గిరిజన బి.ఎడ్ కళాశాల స్థాపన నుండి 8 సంవత్సరాలు అధ్యాపకునిగా పని చేసారు. గిరిజన సంక్షేమ శాఖలో సుధీర్ఘ అనుభవం కలిగిన డాక్టర్ వీరు నాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పీహెచ్‌డీ పూర్తి చేసిన మొట్టమొదటి, ఏకైక అభ్యర్థి కావడం విశేషం. డాక్టర్ వీరునాయక్‌కు నియామక ఉత్తర్వును



ప్రాజెక్ట్ అధికారి అందిస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరు నాయక్ మాట్లాడుతూ.. దేశంలో మొట్టమొదటి గిరిజన బి.ఎడ్ కళాశాల స్థాపన జరగడం గిరిజనుల అదృష్టం అని, అటువంటి కళాశాలలో స్థాపన సమయంలో పనిచేసిన అనుభవం ఉంనది, ఆ అనుభవంతో, గౌరవ అధికారలు సహాయ సహకారాలతో కళాశాలను మరింత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని తెలియజేశారు. గిరిజన విద్యార్థులకోసం ఉపాధ్యాయ శిక్షణను మరింత వినూత్నంగా అభివృద్ధి చేసి కళాశాల పేరు ప్రతిష్టలను పెంపొందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేస్తానని చెప్పారు. దేశంలోనే ప్రత్యేకంగా నిర్వహించబడుతున్న గిరిజన బి.ఎడ్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా అవకాశం కల్పించిన ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్‌కు, డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, విద్యార్థులు నూతన ప్రిన్సిపాల్‌గా నియమించబడిన డాక్టర్ వీరు నాయక్‌కు స్వాగతం పలికారు.

## పట్టభద్రుల ఓటు నమోదు గడువు పెంచాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకొనే గడువును పెంచాలని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ అసోసియేషన్ ఎన్నికల కమిషన్ కోరింది. ఈ గడువు ఈనెల 6వ తేదీతో ముగుస్తున్నదని, అయితే పట్టభద్రులు గత ఎన్నికతో పోలిస్తే ఇప్పటివరకు సగం మంది మాత్రమే తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారని కమిటీ తెలిపింది. సోమవారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పర్సా రమేష్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ స్పందించి వెంటనే ఓటు నమోదు గడువును పెంచాలని కోరారు. 2020 నవంబర్ నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు డిగ్రీ ప్రొవిజనల్ మెమో, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, ఫోటోలతో సీఈఓ తెలంగాణ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా తమ ఓటును నమోదు చేసుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. ఆన్‌లైన్ ద్వారా చేసుకునేవారు సంబంధిత జిరాక్స్‌లపై గెజిటెడ్ అధికారి సంతకం చేయించి దరఖాస్తునింపి సంబంధిత కార్యాలయంలో అందించి ఓటు హక్కు పొందాలని కోరారు. అన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు ఎమ్మార్వో కార్యాలయ సిబ్బందికి గెజిటెడ్ అధికారుల సంతకం చేయించి ఇవ్వనవసరం లేదని తెలియజేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.మల్లేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మధవరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, పి.శ్రీనివాస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు డి.ప్రభు చౌదరి, బి.నాగేశ్వరరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకారపు కృష్ణ, బి.లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కోసూరి శ్రీను, కంటిపుడి శ్రీనివాస్, సంఘ గౌరవ సలహాదారులు ముvva శ్రీనివాసరావు, లక్కినేని ప్రసాద్, పి.ప్రమోద్‌కుమార్, ఓయు జేఏసీ నాయకులు బి.లక్ష్మణ్ నాయక్, టీచర్స్ అకాడమీ చైర్మన్ తాల్లూరి సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్య తీర్చాలని వినతి

సారపాక ప్రభాతవార్త:



తాళ్లగోమ్మూరు గ్రామపంచాయతీలో డ్రైనేజీ నిర్మాణం కొరకు కాలువలు తవ్వారని కాలువలు తవ్వేటప్పుడు త్రాగునీరు వచ్చే వైపు లైన్ పగిలిపోవటం వలన ప్రతీ ఇంటికి వచ్చే గోదావరి నీరు రావటం లేదని, ఈ కారణం వలన త్రాగునీరు, నిత్యావసరాలకు నీళ్ళు లేక ఇబ్బంది పడుతున్నామని తాళ్ళగొమ్మూరు కాలనీ వాసులు సోమవారం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. బయట నుండి తెచ్చుకొందాము అన్నా రహదారి లేక పోవటం వలన తీవ్ర ఇబ్బందిగా ఉన్నదని, కావున తమరు దయవుంచి డ్రైనేజీ పనులు పూర్తి అయ్యేవరకు పరిష్కారం చూపించాలని కోరారు. అంతే కాకుండా డ్రైనేజీ తీసి దాని పైన దాటటానికి ఏమీ వేయలేదని, దీని వలన స్కూల్ పిల్లలు, వృద్ధులు కాలువ దాటటానికి ఇబ్బందిగా ఉన్నదని, దీని పైన కూడా పంచాయతీ వారు పరిష్కారం చూపగలరని కోరారు. సమస్య తెలిపిన వెంటనే అధికారులు స్పందించి సమస్య పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందు వెంకటేశ్వరరావు, లేడా సాంబశివరావు, తేజావత్ మంగీలాల్, గోపాల్‌రావు, కందుకూరి నరేష్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## సారపాకకే తలమానికం బ్రిలియంట్ విద్యాసంస్థలు

### -ఒలంపియాడ్‌లో అధిక సంఖ్యలో పాల్గొన్న బ్రిలియంట్ విద్యార్థులు

సారపాక ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలంలోని ఐటీసీ ప్రాంతంలో ఉన్న బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఒలంపియాడ్‌లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షలో అధిక సంఖ్యలో అర్హత సాధించి జిల్లాకి, మండలానికె పేరు ప్రఖ్యాతులు తెచ్చిన విద్యార్థులను పలువురి మన్ననలు పొంది రాష్ట్ర స్థాయికి అర్హత సాధించడం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్‌కి అర్హత సాధించిన విద్యార్థులు గణితం, సైన్స సబ్జెక్టలలో బ్రిలియంట్ అనుభవం కలిగిన అధ్యాపక బృందంతో పలు సబ్జెక్టలలో తర్ఫీదు పొంది తమ విద్యను పొందే ప్రాంతానికి ప్రనజలకు పేరు ప్రతిష్టలు తెచ్చేందుకు అహర్నిశలు కష్టపడి ఒలంపియాడ్ పోటీ పరీక్ష రాసి విజయం తథ్యం అని ధీమాగా ఉన్నారు. ఈ రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ పోటీ పరీక్షకు అధిక సంఖ్యలో అర్హత సాధించడం పట్ల బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ మాట్లాడుతూ.. మా విద్యాసంస్థల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తూ, భవిష్యత్తుకి పూలబాటకు ముందుండాలని పోటీ పరీక్షల భయం విద్యార్థి కనుసన్నల్లో ఉండకూడదని, ప్రతి విద్యార్థిలో ఏదో ఒక నైపుణ్యం ఉండడం సహజమైన లక్షణం అని అన్నారు. ముందు ముందు ఇలా నైపుణ్యాలు ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శిక్షణ ఇచ్చి విద్యాసంస్థకి, జిల్లా విద్యారంగానికి, సారపాక ప్రాంతానికి, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చే విధంగా అహర్నిశలు కష్టపడుతామని బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బిఎన్ఆర్ అన్నారు.

## రూ.2 లక్షల విలువైన గంజాయి పట్టివేత

భద్రాచలం క్రైం,ప్రభాతవార్త:

భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఉదయం ఫారెస్ట్ చెక్ పోస్ట్ భద్రాచలం వద్ద విజయ లక్ష్మి ఎస్ఐ, పోలీస్ సిబ్బంది వెహికల్ చెకింగ్ విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ. 2లక్షల విలువ గల గంజాయిని పట్టుకున్నారు. వివరాలలోక వెళితే .. భూపాల్‌పల్లి జిల్లాకు చెందిన బౌత్ రాకేష్, రాజులు స్నేహితులు, తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ డబ్బులు, కూలి చేసిన డబ్బులు జల్సాలకు అతిగా ఖర్చు చేసుకొని, సరిపోకపోవడం వల్ల గంజాయి వ్యాపారం చేయాలని ఆలోచన వచ్చి, వీరు ఒక మోటార్ సైకిల్‌పై ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలోని కలిమేల పరిసర ప్రాంతాలలో ఋషి అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసి భూపాల్ పల్లి జిల్లాలో చిన్న చిన్న ప్యాకెట్లు చేసి అవసరమైన వ్యక్తులకు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా, మొదటి వ్యక్తి బౌతు రాకేష్‌ని పట్టుకోవడం జరిగింది. రెండో వ్యక్తి రాజు మోటార్ సైకిల్ దిగి పరారు అయ్యాడు. ఇట్టి పట్టుబడిన నిందితుని వద్ద నుండి 7 కిలోల గంజాయి ఒక మోటార్ సైకిల్, ఒక సెల్ ఫోనును స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటి విలువ 2 లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి నింధితున్ని రిమాండ్‌కు తరలించడం జరిగింది. మిగతా ఇద్దరు పరారీలో ఉన్నారు.

# అంబటికి, ముత్తినేనికి ఘన సన్మానం

*చింతకాని, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త*



మండల పరిధిలోని తిరుమలాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తూ ఇటీవలే గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన అంబటి శాంతయ్యను, అదే పాఠశాలలో పని చేస్తూ రిటైర్మెంట్ అయిన ముత్తినేని నాగేశ్వరరావుకు, అదే పాఠశాలలో పార్టుటైం స్వీపర్‌గా పని చేస్తూ ఇటీవలే రిటైర్డు అయిన బెల్లంకొండ పుల్లయ్యను సోమవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మండల నోడల్ అధికారి వీరపనేని శ్రీనివాసరావు, నాగులవంచ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రమోషన్‌పై వెళ్లిన వారు, రిటైర్డు అయిన వారి సేవలు అమూలనయమైనవని కొనియడారు పాఠశాల అభివృద్ధి కోసం, విద్యాభివృద్ధి కోసం వారు అంకిత భావంతో పని చేశారని వారు తెలిపారు. చక్కటి క్రమశిక్షణతో పని చేసే వారికి ఎక్కడైనా గుర్తింపు ఉటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.బాబురావు, పాఠశాల ఉపాధ్యాయులు అబ్దుల్ జాన్‌బి సుంకర స్వాతి, ఎస్‌కె.కరీముల్లా, గ్రామ కార్యదర్శి మరీదు రాధిక, అంగన్‌వాడీ టీచర్ సీతారత్నం, పాఠశాల సిబ్బంది వెంకమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువతరం మేలుకోవాలి: మేడి సుధాకర్

*ముదిగొండ,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :*



ముదిగొండ మండలంలోని బాణాపురం గ్రామంలో సోమవారం గ్రామ పంచాయితీ పాలకవర్గ సన్మాన కార్యక్రమంలో 7వ వార్డు సెంటర్ మేడి సుధాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్బంగా 5సంవత్సరాల అనుభవాలను గ్రామ ప్రజలతో పంచుకున్నారు. చదువుకున్న యువతరం రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎందుకంటే గ్రామాలలో గ్రామసభలు పెట్టేటప్పుడు అవగాహన లేని వారు వార్డు నెంబర్‌గా గెలవడం వలన గ్రామ సభలకు కూడా హాజరు కాకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. మరి కొంత మంది అయితే గ్రామ పంచాయితీలలో తీర్మానాలు ఎందుకు చేస్తారో కూడా తెలియకుండా తీర్మానాలపై సంతకాలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీలలో అభివృద్ధి పనులపై అనేక నిర్ణయాలు పాలకవర్గం తీసుకోవాల్సి ఉంటుంది. దానిలోని భాగంగా వార్డు నెంబర్లు తన నిర్ణయాలను తెలియజేయాల్సి ఉంటుంది. ఆ నిర్ణయాలను కూడా మీరే తీసుకొండి. అవన్నీ మాకు తెలియదన్న వార్డు నెంబర్లు లేకపోలేదు. అందుకోసమే సమాజం పట్ల అవగాహన ఉన్నటువంటి వారు చదువుకున్న యువత పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి తోడ్పడేలా రాజకీయాల్లో ఉండాలని మేడి సుదాకర్ తన 5సంవత్సరాల పాలనలోని అనుభవాలను గ్రామస్తులతో పంచుకున్నారు.

# నిమ్స్ మేలో రుణమేళా

*బోనకల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త*



సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రారంభించాలనే వారి కోసం యూసుఫ్ గూడలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి నిమ్స్ మేలో ఫిబ్రవరి 7 రుణమేళ నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి సాయంత్ర నాలుగు గంటల వరకు కొనసాగే అవగాహన కార్యక్రమంలో ప్రాజెక్టు నివేదిక తయారీ, రుణం పొందే ప్రక్రియ వాటికి అవసరమై పత్రాలు తదితర అంశాలను వివరించనున్నారు. ప్రముఖ ప్రభుత్వ రంగ ప్రయివేటు బ్యాంకు ప్రతినిధులు ఈ రుణమేళాలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత యువత సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇతర వివరాలు ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 04023633244/218/261 ఫోను నెంబర్లను సంప్రదించాలని వారు తెలియజేశారు.

# విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యుల ముఖ్య సమావేశం

*బోనకల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని పంతంగి శ్రీనివాస చారి స్వగృహంలో బోనకల్ మండల విశ్వ బ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు కొండపర్తి వీరభద్రాచరి అధ్యక్షతన తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈనెల 11న ఆదివారం మధ్యాహానం 1గంటకు తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం బోనకల్ నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హనుమాన్, జిల్లా అధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి దేవరకొండ రమాదేవి, అనుగోజు నరహరిచారి, కొత్తూరు రామాచారి, తాటికొండ రవీంద్రాచారిల ఆధ్వర్యంలో సంఘం సభ్యులు సమక్షంలో ఎన్నుకోవాలని నిర్ణయించారు. మండలంలోని విశ్వ బ్రాహ్మణ సోదరీ, సోదరీమణులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రావుట్ల సత్యనారాయణ చారి, పంతంగి శ్రీనివాసచారి, రావుట్ల వెంకటాచారి, నంచర్ల నరసింహాచారి, చిట్యాల రాజయ్యచారి, మేడిద శ్రీనివాసచారి, వజ్రాల రాధకృష్ణ, చిట్టునోజు సతీష్‌చారి, రావుట్ల కోటాచారి, రావుట్ల లక్ష్మాచారి, పంతంగి సురేష్ చారి, వెలది రామాచారి, సాతెల్లి నాగేశ్వరరావు చారి, తదితరలు మండల నాయకులు పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం సభ్యులందరూ ఈ సమావేశంలోని పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# అక్రమ అరెస్టులను ప్రజాస్వామికవాదులు ఖండించాలి

*తల్లాడ, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త*





సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఆవుల అశోక్, సివై. పుల్లయ్యలను రౌడి షీటర్స్ అని ప్రకటిస్తూ ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ అక్రమ కేసులు బనాయించడాన్ని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ తల్లాడ, ఏన్కూరు సంయుక్త మండలి కమిటి ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి ప్రజా జీవితంలో ప్రజలే ప్రాణంగా తమ ఉన్నతమైన చదువులు వదులుకొని సమ సమాజమే ధ్యేయంగా సిపిఐ (ఎంఎల్) లైన్‌లో ఈ వ్యవస్థ మార్పు కోసం నిరంతరం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్నటువంటి నాయకులను కావాలని సిపి మాట్లాడటం చాలా దుర్మార్గమని అన్నారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, నాయకులు జానీ, రాజారత్నం, పుల్లమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 23 ఫిర్యాదులు రాగా ఆ కంప్లైంట్స్ అన్నిటిని త్వరగా పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఇంతకుముందు ప్రజావాణిలో వచ్చిన అన్ని ఫిర్యాదులు పరిష్కారం అయ్యా లేదా అనేది అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏమైనా ఫిర్యాదులు పరిష్కారం కానివి ఉంటే త్వరగా వాటిని పరిష్కరించాలని అధికారులతో అన్నారు.




# విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ వారి విన్నపం

*ముదిగొండ,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :*

గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200ల యూనిట్లు ఉచితంగా పొందుటకు గాను విద్యుత్ వినియోగదారులు ఈ నెల 6న మీ ఇంటి వద్దకు వచ్చు మీటర్ రీడరు (బిల్లు కొట్టే వారికి) మీ యొక్క తెల్లరేషన్ కార్డు (బియ్యం కార్డు) ఆధార్ కార్డును చూపించి మీ యొక్క సర్వీస్ నెంబర్‌కు అనుసంధానం చేయుటకు సహకరించి ప్రభుత్వ పతకం ద్వారా లబ్ది పొందాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేశారు.

# జాతీయ పశువైద్య శిబిరాలు విజయవంతం

*బోనకల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త*



మండలంలో జాతీయ సేవా పథకంలో భాగంగా తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయం పశు వైద్య కళాశాల మరియు పశు సంవర్ధక శాఖ ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో మోటమర్రి, ఆళ్లపాడు గ్రామాల్లో పశువైద్య శిబిరాలు ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో అధ్యాపక బృందం ప్రొఫెసర్ కళాశాల విద్యార్థులచే పశువులకు చికిత్సలు అందించారు. ఈ శిబిరంలో తిరిగి కట్టే పశువులు, గర్భకోశ వ్యాధులకు నట్టల నివారణ వివిధ రకాల వ్యాధుల పేడ పరీక్షలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెటర్నరీ అధ్యాపక బృందం వెటర్నరీ కళాశాల విద్యార్థులు, జిల్లా పశు వైద్యాధికారులు మాట్లాడుతూ మేలైన పశుగ్రాసాల పోషక విలువలు పాల ఉత్పత్తి యాజమాన్యం పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, మాజీ సర్పంచ్ సహకారంతో మర్రి తిరుపతిరావు, కేతినేని ఇందు, మండల పశువైద్యుడు డాక్టర్ అన్వేష్, వారి సిబ్బంది గోపాలరావు, నాగేంద్ర కుమార్, చిన్నయ్య, శ్రీకాంత్, ఉమాదేవి, బోనకల్ మండల గోపాల మిత్రలు ఆశోక్, నాగేశ్వరరావు, నాగుల్ మీరా, కరీం, వాసు, వీరయ్య, సురేష్, ప్రవీణ్, ప్రసాద్, ఉమాదేవి, త్రివేణి పాల్గొన్నారు. ఆళ్లపాడు మోటమర్రి గోపాల మిత్రలను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# అసమానతలు లేని విద్య కల్పించడం ప్రభుత్వ బాధ్యత : టిఎఫ్‌టిఎఫ్

*బోనకల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త*



అసమానతలు లేని విద్య ప్రజల హక్కు, అది కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్సు ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు షేక్ యాకూబ్ పాషా తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో ఖమ్మం నగరంలోని నయా బజార్ పాఠశాల మైదానంలో నిర్వహించబోయే టిపిటిఎఫ్ ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బోనకల్ మండల కేంద్రంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యారంగంలోని వివిధ అంశాలపై మాట్లాడడానికి వక్తలుగా ప్రొ.బుర్రరమేష్, ప్రొ.హరగోపాల్, ప్రొ.లక్ష్మి నారాయణ, ప్రొ.కాశీం, హేతువాద రచయిత్రి చందనా చక్రవర్తి, పోటు ప్రసాద్‌లు హాజరు అవుతారని తెలిపారు. ఉపాధ్యాయ మిత్రులు చైతన్యమై పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ బండారు వెంకన్న, మండల బాధ్యులు సత్యజిత్, రామరాజు, నాగరాజులు పాల్గొన్నారు.




## దేశవ్యాప్త సమ్మెలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలి

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:



ఈ నెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు అన్నవరపు సత్యనారాయణ అన్నారు మండల పార్టీ నాయకుడు నాగార్జున అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రామీణ భారత్ బంద్‌కు పాల్వంచ మండల కార్మికులు వ్యవసాయ కార్మికులు అసంఘటిత కార్మికులు, రైతులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండబోయిన వెంకటేశ్వరరావు, పాకాల వెంకటరావు, శెట్టి వినోద, నాగమణి, పెద్దబాబులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ కైవసం ఖాయం

పినపాక, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త



రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అవినీతి, కుటుంబ నియంత పరిపాలన అంతమొందించడమే కాకుండా అఖండ మెజార్టీతో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన అన్నారు. త్వరలో దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి ప్రధాన మంత్రిగా రాహుల్ గాంధీ వస్తారని ఆకాంక్షించారు. మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో కైవసం చేసుకోవడానికి ముస్మి పాలిటీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రాణ త్యాగాలు సైతం చేసిన ఘనత కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబానిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొండేరు సాంబ, నవ్వాతి శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య పనులు

### ఎంపిఓ వెంకటేశ్వరరావు

పినపాక, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ, శిశు సంక్షేమ శాఖమంత్రి ధనసరి అనసూర్య (సీతక్క) ఆదేశాల మేరకు ఈనెల 7నుంచి 14 వరకు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించబడతాయని మండల పంచాయతీ అధికారి కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలలో పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, మొక్కల పెంపకం, రహదారుల వెంట మురుగునీరు చేరకుండా డ్రైనేజీల మరమ్మతులు పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డంపింగ్ యార్డుల నిర్వహణ, తడి, పొడి చెత్త సేకరణ, వీధిలైట్ల మరమ్మతులు, మొక్కల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించడం, నీరు అందించడం, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి పరిష్కరించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వారం రోజుల పాటు జరిగే ప్రత్యేక పారిశుధ్య పనులకు స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు.

## పర్యావరణ సమతుల్యత దెబ్బతీస్తున్న అటవీ అభివృద్ధి సంస్థను రద్దుచేయాలి

ములకలపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్న ఎఫ్‌డీసీ(అటవీ అభివృద్ధి సంస్థ)ను రద్దు చేయాలని అటవీ అభివృద్ధి పేరుతో వ్యాపారం చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, సంస్థ సాగుచేస్తున్న 62వేల ఎకరాలను ఆదివాసీ సొసైటీలకు ఇవ్వాలని ఆదివాసీ హక్కులు, సంస్కృతి,సాంప్రదాయం, వనరుల సంరక్షణ సమితి(ఆదివాసీ జీవన విధానం) ఆధ్వర్యంలో బాధ్యులు పోతుగంటి క్రాంతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1976 నుంచి ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా వేలాది ఎకరాల అటవీ భూములను అటవీశాఖ నుంచి అటవీ అభివృద్ధి సంస్థ లీజుకు తీసుకుంటుందని, ఆ భూములను అటవీ అభివృద్ధి పేరుతో తీసుకుని వారు వ్యాపారం మాత్రమే చేస్తూ 48 ఏళ్లలో వేల కోట్లు దండుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి జిల్లా 27478.84 ఎకరాలు, మెదక్‌లో 5352.05 ఎకరాలు, కాగజ్‌నగర్ 11648.01 ఎకరాలు, మేడ్చల్ 10470.50, వరంగల్ జిల్లాలో 7412.13 ఎకరాలు కలిపి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 62359.06 ఎకరాల్లో జామాయిల్, వెదురు, జీడిమామిడి, టేకు పంటలను సాగుచేస్తూ అటవీ అభివృద్ధికి తిలోదకాలిచ్చి వ్యాపారం సాగిస్తున్నారని ఆరోపించారు. అటవీ భూములను అత్యంత కారుచౌకగా కేవలం ఎకరం రూ.8 చెల్లిస్తూ కోట్ల రూపాయల వ్యాపార సామ్రాజ్యాన్ని నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్నారన్నారు. ప్రధానంగా షెడ్యూల్ ప్రాంతాల్లో ఉంటూ 1/70, పెసా చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని, వీరి ఇన్నేళ్ల వ్యాపారంలో ఏనాడూ ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి చూపించిందిలేదని, కనీసం విద్య, వైద్యానికి ఒక్క రూపాయి కూడా ఖర్చుచేయకుండా ఈ ప్రాంత వనరులు దోపిడీ చేస్తున్నారని, వారి వ్యాపారంలో 10శాతం ఈ ప్రాంతాల అభివృద్ధి కోసం ఖర్చుచేసినా కోట్ల మేరకు అభివృద్ధి జరిగి ఉండేదన్నారు. జీవవైవిధ్యం పూర్తిగా దెబ్బతింటుందని, వన్యప్రాణులు, పక్షులు నిలువ నీడలేక ప్రాణాలు కోల్పోతున్నాయని, భూమిలో ఉండే సహజ క్రిమికీటకాలున నశిస్తున్నాయని ఆ వినతిలో పేర్కొన్నారు. జిల్లాలో అన్ని మండలాల్లో మొత్తం 22180.96 ఎకరాలు అటవీ అభివృద్ధి సంస్థ సాగుచేస్తుందని, ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఈ ప్రాంతంలో భూమిలేని గిరిజనులకు పంచిపెట్టాలని కోరారు. మరోపక్క అమాయక ఆదివాసీలు సాగుచేసే పోడుభూములు గుంజకుని వాటిలో మొక్కలు నాటే బదులు ఈ భూములను పేద గిరిజనులకు పంచి వండ్లతోటలు, ఆయిల్‌పాం సాగుకు కేటాయించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సామాజిక కార్యకర్త, జర్నలిస్టు సోయం బాబూరావు(చిన్నారి), ఆదివాసీ జీవనవిధానం నాయకులు మడివి రాంబాబు, తాటి రవి, తాండ్ర లక్ష్మణరావు(బుచ్చిబాబు) తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

పినపాక, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త

మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన తాండ్ర లక్ష్మి అనారోగ్య కారణంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వైఎస్‌ఎంపిపి కంది సుబ్బారెడ్డి సోమవారం బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. దశదిన కర్మల నిమితతం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరే నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణ

పినపాక, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త



మండలంలోని ఎజిహెచ్ ఎస్ ఎల్చిరెడ్డిపల్లిలో గల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 100 మంది విద్యార్థినులకు దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి ప్యాడ్స్, కంపాక్స్ బాక్స్‌లు, పెన్నులు, గ్రాఫ్ పుస్తకాలను సోమవారం ఎస్కెటి గ్రూప్ నిర్వాహకులు దోసపాటి నాగేశ్వరరావు అందజేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేసినందుకుగాను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయులు వాసవి క్లబ్ సభ్యులు నరసింహారావు, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక చట్టాలపై సమ్మెకు సిద్ధం కావాలి

### కేంద్రం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుంది

### సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

పినపాక, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త



ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. మండలంలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో జీవిఆర్‌ఫంక్షన్ హాల్‌లో నట్టి శంకరయ్య అధ్యక్షతన కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే, రక్షణ, విద్యుత్‌తో పాటు పలు ప్రభుత్వ రంగ సంస్థలను, పబ్లిక్ సర్వీస్‌లను ప్రయివేటు పరం చేయాలని చూస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో కాంట్రాక్టు పద్ధతి రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకుని రద్దు చేయాలన్నారు. నిత్యావసర ధరల పెరుగుదలను అరికట్టి ఆహార, నిత్యావసర వస్తువులపై జీఎస్‌టిని ఉపసంహరించుకుని పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంటగ్యాస్‌లపై ఎక్సైజ్ సుంకం తగ్గించి ప్రజలను ఆదుకోవాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేంద్రంలో మోడీ ప్రభుత్వం తిరిగి రాయితీలను ప్రకటిస్తూ ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి కుట్ర పన్నుతుందన్నారు. కేంద్రం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. దేశంలోని ఖనిజ సంపదను, వ్యవసాయాన్ని, పరిశ్రమలను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ గ్రూపులకు అప్పగిస్తూన్నారని, కార్పొరేట్ గ్రూపు లఅవసరాలకు అనుగుణంగా చట్టాలను సవరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ చర్యలను ప్రశ్నిస్తున్న వారిపై పోలీసు కేసులతో వేధిస్తున్నారని అన్నారు. వ్యక్తులు, రాష్ట్రాల ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. మోడీ హయాంలో అంబానీలు, అదానీలు మాత్రమే ప్రపంచంలోనే అత్యంత సంపన్నుల జాబితాలో చోటు దక్కించుకున్నారని పేదలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులను అప్పుల ఊబిలోకి నెట్టారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న, మండల కమిటీ సభ్యులు దుబ్బా గోవర్ధన్, మడవి రమేష్, జోగయ్య, కారం రమేష్, బొగ్గం శంకర్, నూపా వాసు, కురసం లక్ష్మయ్య, బాడిస నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా.. జ్ఞానం... కీర్తి...

**- ఈ మూడింటిని కలిగి ఉంటే జీవితం ధన్యం**

**- ఆయా పరీక్షల సిద్దపాటు ఎలా.?**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*



జీవితం అంటేనే పరీక్షల బొంత... ఒకటి కాగానే మరొకటి.. ఆయా సకల స్థాయి పరీక్షలను ఏమరపాటుతో తెలివితో ఎదుర్కొంటూ మరో మెట్టు అదిరోహించడమే విజయం. ఈ స్థితి సంతోషాన్ని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుంది. అయితే సదరు విజయాల పరంపర గుణాత్మక రీతుల్లో ఉంటే ఒక తిరుగేలేదు. కనుక ఆయా పరీక్షలను రాయబోయే ప్రతీ వారు, తమ తమ స్థాయి పరిస్థితులు, కుటుంరబ స్థితిగతులను, తల్లిదండ్రుల అభిలాష, అభిష్టాలను గుర్తించి విజ్ఞతతో ప్రవర్తిస్తే చక్కని జీవితాలను అనుభవించవచ్చు. దేనికైనా క్రమశిక్షణా విలువలతో, విద్యను సాధించడం చక్కని పరిష్కారం... విద్యకు సాటి మరోది లేదు. విద్యకు విద్యే సాటి. అదే గుణాత్మక విలువలతో ఉంటే ఒక తిరుగే లేదు... అదే నడిపిస్తుంది...

- విద్య... జ్ఞానం... కీర్తి...

ఎవరైనా సరై విద్యా జ్ఞానం కీర్తి ఈ ముడింటిని కలిగి ఉంటే జీవితం ధన్యమే అని నిపుణులు చెప్తున్నారు. మొదట క్రమశిక్షణా విలువలను పెంపొందించుకుంటూ విద్యను సొంతం చేసుకునే ప్రయత్నాలను కొనసాగించాలి. ఆయా స్థాయిలో చదువు, కోర్సులు, పోటీ పరీక్షలకు సిద్దపడే యువత కొన్ని ప్రాథమిక విషయాలను తెలుసుకోవాలి.. వాటి గురించి క్షుప్తంగా మీకోసం...

- తమ తమ అభిరుచి, ఆసక్తుల మేర వాటికి సహా సంబంధంతో ఉండే కోర్సులను, సబ్జెక్టులను ఎంచుకోవాలి.

- ఆయా కోర్సులకు అనుసంధానంగా ఉండే ఉపాది అవకాశాలు, ఉన్నత చదువుల గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

- ఎంచుకున్న సబ్జెక్టుల పరీక్షల సిలబస్‌పై చక్కని అవగాహన కలిగి ఉండాలి.

- కేవలం సిలబస్ పైనే అవగాహన కాకుండా, ప్రశ్నాపత్ర నమూనా శైలీ, బ్లూ ప్రింట్‌ల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి.

- చదవాల్సిన సబ్జెక్టు సిలబస్, పరీక్షల సమయములను అంచనా వేస్తూ చక్కని సమయపాలనతో కాలక్రమ పట్టికను రోజువారి రూపొందించుకోవాలి.

- సిలబస్ అనుగుణంగా తగు లిటరేచర్‌ను సమకూర్చుకుంటూ మరింత సమాచార నిమిత్తం గ్రంథాలయ పఠనాసక్తిని పెంపొందించుకుంటూ చక్కని నోట్స్‌ను స్వయంగా సిద్ధం చేసుకోవాలి.

- సబ్జెక్టు కాంటెంట్‌లోని ప్రాథమిక అంశాలు వాటి మూలాలను అన్వేషిస్తూ విశ్లేషణాత్మక దృక్పదాలను కలిగి ఉండాలి.

- స్థిరమైన లక్ష్యంతో అట్టి లక్ష్యాన్ని సాధించాలని తపనతో మనస్సును లగ్నం చేయాలి. ఎవరి ఆత్మ వారికి ఇన్‌స్పైరింగ్ అథారిటీ. కావున ఆత్మసాక్షిగా పనిచేస్తే బ్రహ్మాండమైన విజయాలను సొంతం చేసుకోవచ్చు.

- జీవితంలో ఎవరు ఎప్పుడూ వెంట ఉండరు.. రారు. మన స్థితి సామర్థ్యాలు, ప్రతిభలే వెంట ఉంటాయి. అవే నిలబెడతాయనే సత్యాన్ని గ్రహిస్తూ స్వయంకృషితో సాధిస్తూ ముందుకెళ్లాలి.


- చెడు త్వరగా వ్యాపిస్తుంది. తాత్కాలిక సుఖం ఇచ్చినట్టు చేస్తుంది. తర్వాత సమూలంగా నాశనం చేస్తుంది. అయితే మంచి నిదానంగా నిలబెడుతుంది. చివరి వరకు నిలిచి కాపాడుతుంది.

కావున ఎట్టి పరిస్థితుల్లోనూ చెడుకు తావివ్వక, మంచిని కలిగి ఉంటూ పంచే ప్రయత్నం చేస్తే మనసుకు ప్రశాంతత లభిస్తుంది. ఈ స్థితినే తల్లిదండ్రులు, గురువులు కోరుకునేది. ఇక చదివిన విషయాల్ని గ్రహించి విజ్ఞతతో ప్రవర్తిసూనత విజయాల్ని సొంతం చేసుకోండి...




## ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల ఎదుగుదల ముఖ్యం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*



ప్రాథమిక స్థాయిలోనే విద్యార్తుల ఎదుగుదల ముఖ్యమని, పాఠశాల విద్యలో ప్రాథమిక స్థాయి విద్యే పునాదులను వేస్తూ విద్యార్థుల ఎదుగుదలకు కారణమవుతుందని ప్రాథమిక విద్య కొత్తగూడెం నోడల్ అధికారి ప్రభుదయాళ్ అన్నారు. సోమవారం రామవరం ఉన్నత పాఠశాలలో క్లస్టర్ టీచింగ్ తరగతులను ఆయన పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. రామవరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలలు, వార్షిక పర్యవేక్షణకై తగు రికార్డులను సిద్ధం చేసుకోవాలని, త్వరలో ప్రతీ పాఠశాలను సందర్శించనున్నట్లు చెప్పారు. విద్యా ప్రమాణాల పెంపుదలకై సాధ్యమయ్యేరీతుల్లో కృషి చేయాలని అన్నారు.

## రేపు సుజాతనగర్ సర్వసభ్య సమావేశం

*కొత్తగూడెం , ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*

సుజాతనగర్ మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 7వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ భూక్యా విజయలక్ష్మీ అధ్యక్షతన ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎంపీటీసీలు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

## ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు రజాక్‌కు సన్మానం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*




సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి కిష్టారం ఓసీలో ఐఎన్‌టీయూసీ నాయకుల ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడిగా ఎండీ రజాక్ నియమించిన సందర్భంగా ఉద్యోగులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన ఐఎన్‌టీయూసీ ఆలిండియా ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, జనక్‌ప్రసాద్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, త్యాగరాజన్‌లకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, అశ్వక్, అఫ్రోజ్, రాజశేఖర్, బుర్రి భాస్కర్, గొల్ల రమేష్, లక్ష్మణ్, బాలయోగి, సుధాకర్‌లు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో వైభవంగా వార్షికోత్సవం

**- పూజల్లో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

*పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలోనే పేరొందిన అయ్యప్ప దేవాలయంగా కీర్తింపబడుతున్న పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట జరిగి ఏడాది పూర్తి అయిన సందర్భంగా మొదటి వార్షికోత్సవ ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. సోమవారం దేవాలయంలో ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి, పూజారి బృందావనం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. గణపతి హోమం, మహాభిషేకం, అలంకరణ లాంటి పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్న సంతర్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్‌దేశ్ పాండే, కనగాల రాంబాబు, మిర్యాల కమలాకర్, శంకర్ మణి, వేమారెడ్డి, ముత్యాల నాగేందర్, బీఎన్ చారీ, ఎన్‌పీ చారీ, రెడ్డి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## చోరీ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*

దొంగతనం కేసులో వ్యక్తికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సుచరిత సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డు కాలనీలో నివసిస్తున్న భూక్యా హేమ్లీ 2023 ఏప్రిల్ 17వ తేదీన రాత్రి తన కుమారుడు సర్వారంలో నివసిస్తుండగా కుమారుడి ఇంటికి వెళ్లి తెల్లవారుజామున ఇంటికి తిరిగి వచ్చింది. ఇంటికి వేసిన తాళం పగులగొట్టి బంగారు కమ్మలు, బుట్టలు, చెంప చేరాలు ఒక తులం, నల్లపూసల గొలుసు ఒక తులం మొత్తం రెండు తలాలు , రూ.50 వేలు విలువ చేసే బంగారు ఆభరణాలు కనిపించలేదని చుంచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్సై సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కారేపల్లి మండలం మాదారం చెందిన పూనెం రాజు దొంగిలించాడని నిర్ధారించి అతని వద్ద బంగారు ఆభరణాలు రికవరీ చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశాడు. ఆరుగురు సాక్షులు విచారించిన అనంతరం పూనెం రాజుపై అభియోగం రుజువు కాగా ఒక ఏడాది పాటు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

## ప్రజాపంథా నాయకులను వెంటనే విడుదల చేయాలి: నిమ్మల రాంబాబు

*పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*

సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులను వెంటనే విడుదల చేయాలని జిల్లా నాయకుడు నిమనమల రాంబాబు డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మార్చి 3వ తేదీన జరిగే మూడు విప్లవ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని, హోటల్ యజమాని అనవసరంగా గొడవపడి దాడి చేసి కొట్టగా, పార్టీ నాయకులు వెళ్లి గొడవ జరిగిన విషయాన్ని అడిగినందుకు హోటల్ యజమాని మళ్ళీ వ్యగ్యంగా హేళన చేస్తూ మాట్లాడారని, ఇది సరికాదని సాయకత్వం హెచ్చరించారని, పార్టీ ప్రచారాన్ని అడ్డుకోవాలనే కుట్రంతో పార్టీ ఖమ్మం జిల్లా నాయకఉలు ఆవుల అశోక్, పుల్లయ్యలపై కేసు పెట్టి రిమాండ్ చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో రాం శ్రీనివాస్, పగిడిపల్లి సంజీవరావులు పాల్గొన్నారు.



## ప్రతీ కార్మికుడు హక్కుల కోసం కదలాది... దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*




ప్రతీ కార్మికుడు హక్కుల కోసం కదలాలని, దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ అన్నారు. ఈ నెల 16వ తేదీన కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో అందరూ భాగస్వాములు కావాలని సోమవారం పట్టణంలోని పెట్రోల్ బంక్‌లు, ఇతర ప్రాంతాల్లో ఉన్న కార్మికులను కలుసుకొని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో డి.వీరన్న, భూక్యా రమేష్, వివిధ రకాల రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట ఎమ్మెల్యేను కలిసిన రజాక్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:*



అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారా యణను ఐఎన్‌టీ యూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మర్యాద పూర్వకంగా కలిశారు. సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్టీయూసీ కార్మిక సంఘం విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన అశ్వారావుపేట ఎమ్మెల్యేకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సమయంలో కార్మికులతో మమేకమై ప్రతీరోజు మీటింగ్‌లలో పాల్గొన్నారు. సింగరేణిలో గుర్తింపు కార్మికుల సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు 6 గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

# నులి పురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

## 12న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాలు సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యమని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 12వ తేదీన చేపట్టే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం (నేషనల్ డివార్మింగ్ డే) పై సోమవారం వైద్య, ఆరోగ్య, విద్య, సాంఘిక సంక్షేమం, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం, పంచాయితీ గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులతో జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో 1 నుండి 19సంవత్సరాలలోపు బాల బాలిక నులిపురుగుల నివారణ మందు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని అన్నారు. చిన్నారులలో అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న నులిపురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు రాష్ట్రప్రభుత్వం ఈ నెల 12వ తేదీన నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించనుందన్నారు. ప్రతి సంవత్సరం 2విడతలుగా ఫిబ్రవరి , ఆగస్టు మాసాల్లో చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి చిన్నారికి నులిపురుగు నివారణ అల్బెండజోల్ మాత్రమే తప్పక వేయించాలన్నారు. జిల్లాలో సుమారు 2లోల 80వేల 579మంది 119సంవత్సరాల వారు ఉన్నట్లు వీరందరికీ నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు సరఫరా చేయాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. పంపిణీ చేసిన మాత్రలను చిన్నారులకు అందజేసేందుకు ప్రణాళికను రూపొందించి అమలు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, జూనియర్ కళాశాల ఐటిఐ, పాలిటెక్నిక్, కళ్యాశాలలోని విద్యార్థులతో పాటు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలన్నారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి అక్కడ విద్యార్థులందరకు అల్బెండజోల్ మాత్రలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య వాహనాలు, టాం టాం ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. గ్రామసభల్లో ఎజెండాగా నులిపురుగుల నివారణ గురించి అవగాహన కల్పించాలన్నారు. బడి బయట పిల్లలు, వలస కార్మికుల కుటుంబాల పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజాప్రతినిధులను ఆహ్వానించి కార్యక్రమ నిర్వహణలో భాగస్వామ్యం చేయాలన్నారు. 100శాతం పిల్లలకు మాత్రలు అందజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా।7 డి రాములునాయక్, డీసీహెచ్ఎస్ డా॥ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్డీవో విద్యాచందన, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె సత్యనారాయణ, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మీ, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి జ్యోతి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా॥ సైదులు, డీఐవో డా॥ ప్రమీల, మైనార్టీ వాఖ ఆర్సీవో ఎంజె అరుణకుమారి, బీసీ సంక్షేమ శాఖ అర్సీవో టి అంజలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 10న రుద్రంపూర్‌లో రాష్ట్రస్థాయిలో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు

కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త: ఈ నెల 10వ తేదీన రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో 9వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ 2024 పోటీలను నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మహిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి సుమారు వందమంది యువ ప్రతిభావంతులైన క్రీడాకారులు ఈ మెగాఛాంపియన్‌సిప్‌లో పాల్గొంటారని, ఈ ఛాంపియన్‌షిప్ ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు. ప్రతిభావంతులైన అథ్లెట్లు, టాప్ కోచ్‌లు పాల్గొంటారని, తెలంగాణ గర్వించదగ్గ ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, చీఫ్ కోచ్ అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కూడా హాజరవుతారని తెలిపారు.

# పోడుభూముల్లో బోర్ల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు

## - విట్ గ్రూప్ కంపెనీ ఆధ్వర్యంలో బోర్ల ఏర్పాటు

కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:



పోడుభూములను సాగుచేసుకొని జీవనం సాగిస్తున్న ఆదివాసీ గిరిజనులకు అండగా జర్మన్ కంపెనీ అయిన విట్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ప్రతినిధులు నిలుస్తున్నారు. విట్ గ్రూప్ కార్పోరేషన్ సోషల్ రెస్పాన్సిబులిటీ రోషల్ రెస్పాన్సిబులిటీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ములకలపల్లి మండలం గుండాలపాడు గ్రామంలో కంపెనీ ప్రతినిధులు పర్యటించారు. మాజీ సర్పంచ్ కుమారి, గ్రామస్తులు రాము, తాటి రాజులు, పాయం మహేష్‌లతో కలిసి గ్రామంలో ఉన్న పోడు భూములను చూశారు. అక్కడ నీటి సౌలభ్యం ఉందా లేదా అని చూశారు. సుమారు 150 ఎకరాల భూమి సాగు కోసం బోర్లు వేయించారు. పోడు భూమి ప్రాంతంలో బోర్లు సౌలభ్యం కోసం మ్యాగ్నటిక్ వాటర్ డిటెక్టివ్ మిషన్‌తో బోర్ల పాయింట్లు కనుగొన్నారు. వెట్ జర్మనీ కంపెనీ ఎండీ వినోద్‌కుమార్ జలగం హైదరాబాద్ , మాజీ మంత్రి జలగం ప్రసాదరావు, గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

## - ఏడాదిలోపే అంతర్గత రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త: ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని కేసీఆర్ నగర్, జ్యోతి నగర్, పాత పాల్వంచ, గొల్లగూడెం, సీతారాంపట్నం, కరకవాగు, పేట చెరువు, తెలంగాణ నగర్, రాహుల్‌గాంధీనగర్, ఇందిరానగర్‌కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైన్ల పనులను ప్రారంభించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఏడాదిలోపు అంతర్గత రోడ్లు పూర్తి చేసేందుకు కృషి చేయాలని, ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతీ పైసా పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తూ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గంలో చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. చట్టాలను గౌరవిస్తూ సాంకేతిక ఇబ్బందులను అధిగమించి కొత్తగూడెం నియోజకవర్గ సేమగ్రాభివృద్ధి వైపు అడుగులు వేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, మున్సిపల్ కమిషనర్ స్వామి, తహసీల్దార్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## - అదనపు కలెక్టర్ మధుసూధన్ రాజు

కొత్తగూడెం, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త:



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూధన్ రాజు, డీఆర్వో రవీంద్రనాథ్‌లు అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా షెడ్యూల్ కులంకు చెందిన విజయలక్ష్మీ, కొమరయ్య, విజయ, రమణ కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్నామని, కొత్త డబ్బాలు కొనుక్కోవడానికి, లేదా తయారు చేసుకునేందుకు రుణం మంజూరు చేయాలని కోరారు. వెంటనే ఎస్సీ కార్పోరేషన్ ఈడీకి ఎండార్స్ చేశారు. ఇర్పా సీతారత్నం తండ్రి పాపారావు, కొయ్యూరు గ్రామం సర్వే చేసిన పోడు భూమికి పట్టా మంజూరు చేయాలని దరఖాస్తు చేయడం జరిగిందని, తన ఆధార్ నంబర్ తీసుకున్నారని, పలుమార్లు గ్రామ అధికారిని అడుగగా నీ పేరు నమోదు చేశామని, పట్టా వస్తుందని, చెప్పారని, కానీ ఇప్పటి వరకు పట్టా ఇవ్వలేదని దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ పర్యవేక్షకునికి ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన రెజ్లింగ్ పోటీలు

## - విజేతలకు బహుమతులు అందజేసిన నాగా సీతారాములు




కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 5 - ప్రభాతవార్త: కొత్తగూడెంలో జరిగిన జిల్లా స్థాయి 3వ రెజ్లింగ్ పోటీలు ఘనంగా ముగిశాయి. జిల్లా సెక్రటరీ కాశీహుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ నాగాసీతారాములు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడాకారులకు భవిష్యత్తు ఉందని, విద్యార్థి చదువుకుంటూనే క్రీడల్లో రాణించాలని ఆయన కోరారు. రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో సత్తాచాటి జిల్లా పేరు నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోతి, ఆదినారాయణ, పీఈటీలు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ కక్షపూరితవైఖరి నిరసిస్తూ ధర్నా

- అక్రమ కేసులు ఎత్తివేయాలని ప్రదర్శన
- ప్రజాపంథా నాయకుల్ని అణచివేస్తే ఉద్యమం
- మంత్రులు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్
- మంచుకొండలో దిష్టిబొమ్మ దగ్ధం రాస్తారోకో




రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 05:

పోలీస్ కమిషనర్ కక్షపూరితవైఖరిని నిరసిస్తూ సోమవారం ధర్నా నిర్వహించారు అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ ప్రదర్శన జరిపారు. జిల్లా సిపిఐయంఎల్ ప్రజాపంథా కమీటీ ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండలం మంచుకొండ ప్రధాన రహదారిపై పోలీస్ కమీషనర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి రాస్తారోకో నిర్వహించారు. ప్రజా ఉద్యమంకోసం విద్యార్థిదశ నుండి ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడుతున్న ఆవుల అశోక్ ,సివై పుల్లయ్య తదితరులపై నేర ప్రవృత్తి పేరుతో అక్రమంగా కేసులు పెట్టడాన్ని గర్హిస్తు ఆందోళన నిర్వహించారు. అక్రమ కేసులు ఎత్తివేయాలని లేని ఎడల ప్రజాపంథ నాయకుల్ని అణచివేస్తే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవహరించిన పద్ధతిలోనే నియంతృత్వ పద్ధతులను ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడతామన్న మంత్రులు తమ పార్టీ నాయకులపై ఇలాంటి కేసులు ఎందుకు మోపుతున్నారని తక్షణమే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేసారు. పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరిస్తే అభ్యంతరం లేదని విప్లవకారులను అణచివేయాలనే ఉద్దేశంతో ఇలాంటి చర్యలకు పాల్పడితే ఉద్యమం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డివిజన్ నాయకులు దారావతు లక్ష్మణ్, కేళోత్ పాపారావు, మేక రామనాథం, జర్పుల దేవ్లా యువ నాయకులు కూరాకుల నర్సయ్య, వీరబాబు, మదార్‌సాహెబ్, నాగేశ్వరరావు, రామ్మూర్తి, రామయ్య, కృష్ణ జిల్లా పివైఎల్ అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్ రఘునాథపాలెం మండల పార్టీ అధ్యక్షురాలు ఆవుల మంగతాయి తదితరులు పాల్గొన్నారు.






# బండారు శ్రీనివాస్‌ను కలిసిన మంత్రి తుమ్మల

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

తుమ్మల నాగేశ్వరరావు విజయానికి కృషి చేసినందుకు గాను సోమవారం 25వ డివిజన్‌లోని కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షుడు, నగర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బండారు శ్రీనివాస్ ఇంటికి మంత్రి వచ్చి కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు, 24వ డివిజన్ కార్పొరేటర్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంగం అధ్యక్షులు కమర్తపు మురళి, డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ, ప్రధాన కార్యదర్శి నాగిశెట్టి రాధాకృష్ణ, మార్కంపూడి నాగభూషణం, అనిశెట్టి గిరి, రాకొండ కృష్ణ, ఎలగందుల శ్రీనివాస్, జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్‌బాబు, సాదు రమేష్ రెడ్డి, సీటీ ప్రెసిడెంట్ ఎండీ.జావీద్, నాగండ్ల దీపక్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# ఫిజియోథెరపీపై అవగాహన

పెనుబల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పెనుబల్లిలో గల భవిత సెంటర్ నందు ప్రతి సోమవారం దివ్యాంగ బాల బాలికలకు నిర్వహించే ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని జిల్లా ఐఈడి కోఆర్డినేటర్ అండ్ సిఎంఓ ఎలగందుల రాజశేఖర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ గురించి, ఉపయోగాల గురించి తల్లిదండ్రులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా సెరిబ్రల్ పాల్సీ విద్యార్థి ముంజాల అఖిల్‌కు వాకర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ బాల బాలికలు, తల్లిదండ్రులు, ఫిజియోథెరపిస్ట్ ప్రభాకర్, ఎంఐఎస్ రమేష్, సీఆర్‌పి హుస్సేన్, ఐఈఆర్‌పిఎస్ మంజుల, ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమ నేతలు రౌడీ షీటర్లా..?




- గంజాయి, భూదందాలు వారు పోలీస్ మిత్రులా?
- సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపంధ)

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ప్రజా ఉద్యమ కారులను, ప్రజాపందా రాష్ట్ర నాయకులను ఆవుల అశోక్, సీవై పుల్లయ్యలను రౌడీషీటర్స్ అంటూ సంభోదిస్తూ ఖమ్మం సీపీ కమిషనర్ సునీల్ దత్ వ్యాఖ్యలకు నిరసగా అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడాన్ని నిరసిస్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పోలీస్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంగా పార్టీ కార్యాలయం నుండి ఆర్టీఓ ఆఫీస్ మీదుగా బైపాస్ వరకు నిరసన ర్యాలీగా వెళ్లి, సీపీ కమిషనర్ సునీల్ దత్ వ్యాఖ్యలకు నిరసనగా దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) ప్రజాపంధా ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సమస్యలపై, ప్రజల హక్కుల కోసం పోరాడే ప్రజా ఉద్యమ నేతలు రౌడీ షీటర్లా? భూ దందాలు, రౌడీయిజం చేసే వారు పోలీస్‌లకు మిత్రులా అంటు వారు విమర్శించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 13 కేంద్రంల్లో ఖమ్మం ఆర్టీఓ ఆఫీస్ బై పాస్, రఘునాధపాలెం మంచుకొండ కామేపల్లి, కారేపల్లి కొణిజర్ల, వైరా, తల్లాడ, ఎంక్కూర్ పైనంపల్లి, సత్తుపల్లి, తిరుముల పాలెం, ఖమ్మం రూరల్, వెంకటపాలెం, నెలకొండ పల్లి కేంద్రం మండలంలో ఖమ్మం సీపీ సునీల్ దత్ వ్యాఖ్యలను నిరిస్తూ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రామయ్య, శిరోమణి, ఝాన్సీ, కే.శ్రీనివాస్, చందు, సురేష్, లలితా, శోభ, కంకణల శ్రీనివాస్, రవీంద్ర, లక్ష్మినారాయణ, కొమరన్నా పాల్గొన్నారు.

# కొమ్ము రమను అభినందించి సన్మానించిన మంత్రి తుమ్మల

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మంలో జరిగిన మైనార్టీ గ్రామీణ వైద్యుల మహాసభలో సింగర్ కొమ్ము రమను ఆహ్వానించారు. పాటలు పాడి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా సుబ్బులేడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో చిన్నతనం నుండే జానపద పాటలు పాడుతూ, ఇటీవల హైదరాబాదులో జరిగిన దూరదర్శన్ టీవీ ఛానల్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి జానపద పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి, అలాగే బొంబాయిలో జరిగిన జాతీయస్థాయి జానపద పోటీల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని తన పాటతో చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మల్లిపుల్ గాయకుడు మూసా, రైటర్, సింగర్ ఫక్రుద్దీన్, గ్రామీణ వైద్యుల వ్యవస్థాపక అధ్యక్షుడు నజీరుద్దీన్, జిల్లా అధ్యక్షులు హసన్, గౌరవ అధ్యక్షులు నేరేడ హసన్, సెక్రటరీ జాన్ మియా, కోశాధికారి బాబు సాహెబ్ ఆధ్వర్యంలో కొమ్ము రమ్మను తమ్మల నాగేశ్వరరావు ఘనంగా సన్మానించారు. జాతీయస్థాయిలో గాయనిగా గుర్తింపు పొందినందుకు ఖమ్మం జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# లాల్ మియా మృతి పట్ల ప్రభుత్వ డ్రైవర్ల సంఘం సంతాపం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



వ్యవసాయ శాఖలో ప్రభుత్వ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్‌కే.అప్జల్ పాషా తండ్రి లాల్ మియా అకాల మరణం చెందడం పట్ల సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.అబ్దుల్ హకీమ్, జిల్లా కార్యదర్శి టి.పంతులు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. సంఘం జిల్లా కార్యాలయంలో సంతాపంతో పాటు వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ఖమ్మం నగరంలోని తబెలా మసీదులో నమాజ్ ఆచరించనున్నారు. కబర్ స్తాన్‌లో ఖననా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఫౌండర్ హరినాథ రెడ్డి, జి.విద్యాసాగర్, సంఘం సలహాదారులు ఎం.బాబురావు, జి.రాములు, ఎస్‌కే.నయీమ్, ఎండి.రఫీ, ఎస్‌కే.జానిమియా, రమేష్, ఐ.శ్రీను, సయ్యద్ యాకూబ్ తదితరులు పాల్గొని సంతాపం, సానుభూతి తెలిపారు.




# సమిష్టి కృషితో ఉత్పత్తి పెంచుదాం

**-మణుగూరు ఏరియా మల్టీ డిపార్టుమెంటల్ సమావేశంలో జీఎం దుర్గం రామచందర్**




*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి5:*
సమిష్ట కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదామని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం, మల్టీ డిపార్టుమెంటల్ కమిటీ కన్వీనర్ దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా మణుగూరు ఓసీ, కొండాపురం భూగర్భగని వద్ద నిర్వహించిన ఏరియా మల్టీ డిపార్టుమెంటల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రక్షణతో కూడిన ఉత్పతికి పాటుపడుతూ ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు ఆదర్శంగా నిలుద్దామని అన్నారు. ఆయా గనుల వద్ద తొలుత మన సంస్థ, మన గని, మన బాధ్యత అనే అంశాలపైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా, ఆయా గనుల అధికారులు యం. నర్సిరెడ్డి, సలగల రమేష్, కే. వెంకట్రావు, అనురాధ, శ్రీనివాస చారి, వీరభద్రరావు, రవీందర్, రాజేశ్వర్‌రావు, వుంకటేశ్వర్లు, మధుబాబు, భాస్కర్‌రావు, శ్రీనివాస్, అవీనాష్, నవీన్, ఏరియా కార్మిక సంఘాల నాయకులు వై. రాంగోపాల్, గౌస్‌పాషా, సాయి ప్రకాశ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు సమ్మె నోటీస్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 5 :*



ఈ నెల 16న దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు సోమవారం మణుగూరు ఎంపీడీవో చంద్రమౌళిని కలిసి సమ్మె నోటీసు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్రపల్లి సాబంశివరావు, వై. రంగ, శంకర్, సదానందం, వీరన్న, కన్నయ్య, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల క్యాలెండర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 5 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మున్నూరు కాపు సంఘం పినపాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వలసాల వెంకటరామారవు, మణుగూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు వన్నం కృష్ణ మోహన్, గాండ్ల సురేష్, గోపిశెట్టి శివయ్య, ఆవుల కనకయ్య, మామిడిపల్లి సీతారాములు, మల్లయ్య, రామచందర్, రాజబాబు, శ్రీనివాస్, శీను, రమేష్, శ్రీనివాస్, రమణయ్య, భద్రం, శివ, రంజిత్, భాస్కర్, సీతారాములు, హనుమంతరావు, రాము, సంపత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లంక మల్లారంలో సమస్యలు పరిష్కరించాలి

**-మణుగూరు మండల సీపీఎం నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి5 :*
మణుగూరు మండలం లంకమల్లారం పంచాయతీలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మణుగూరు మండల సీపీఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం మండల సీపీఎం నాయకులతో కలిసి లంక మల్లారం పంచాయితీలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లంక మల్లారం, బ్రహ్మగారిగుట్ట గ్రామాల్లో ప్రజలు రహదారులు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మంచి నీటి పైపులైన్ అస్తవ్యస్థగా ఉందన్నారు. సుమారు 300 కుటుంబాలు ఉన్నాయని, ప్రభుత్వ అధికారులు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సత్రపల్లి సాంబశివరావు, నర్సింహారావు, ఉత్తం, బొల్లం రాజు, ఉప్పలయ్య, సమ్మయ్య, శ్రీనాథ్ పాల్గొన్నారు.



## దాన ధర్మ ట్రస్టు చీరెలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి5 :*



మణుగూరు మండలంలోని వలస ఆదివాసీ గ్రామం పెద్దిపల్లిలో సోమవారం దానధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఛైర్మన్ గంటా రాధ చేతుల మీదుగా మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో భోజనాలు ఏర్పాటు చేసినట్లు ఛైర్మన్ గంటా రాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో లెప్రసీపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి5 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలోసోమవారం జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలనలో భాగంగా మణుగూరు మున్సిపాలిటీలోని బాపనకుంట, శివలింగాపురం గ్రామల్లో లెప్రసీపై అవగాహన కల్పించారు. తొలుత డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ కుష్టి రహిత సమాజాన్ని సాధిద్దామన్నారు. ఈ నెల 14 వరకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మణుగూరు మండలంలోని ఎంజేపీటీబీసీ స్కూల్ నందు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, రవి, చంద్ర, విజయ, రాధ, భవానీ తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యేను సన్మానించిన దోసపాటి

*అశ్వాపురం,ఫిబ్రవరి05,ప్రభాతవార్త.*



వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్‌ను శ్రీ శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు సోమవారం అశ్వాపురంలోని ఆయన నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఎమ్మెల్యే మేడారంను సందర్శించుకొని తిరుగు ప్రయాణంలో దోసపాటి గృహంలో తేనీటి విందు స్వీకరించారు. ఒరుగంటి రమేష్‌బాబు జీఎస్ రావు శ్రీనివాసరావు రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం

*అశ్వాపురం,ఫిబ్రవరి05,ప్రభాతవార్త.*



మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ సంకీర్తన ఆదేశాలతో సోమవారం మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏఎన్ఎం భవాని ఆశావర్కర్ గుంపెన సుశీల ఆధ్వర్యంలో,పీఎస్ బంజర నెల్లిపాక విద్యార్థులకు ఏఎన్ఎంలు లలితకుమారి నాగమణి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టువ్యాధి లిప్రే బ్యాసిలస్ అనే బ్యాక్టీరియా వలన సంక్రమిస్తుందని, చర్మంపై స్పర్శలేని గోధమరంగు మచ్చలు ఏర్పడుతాయని,కాలివేళ్ళు వంకరగా మారుతాయని,కాళ్ళు చేతులు తిమ్మిర్లు పడతాయని అలాంటి లక్షణాలను గుర్తించినట్లయితే వెంటనే సమీప మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించాలని తెలిపారు.కుష్టువ్యాధి సోకినవారిని సరియైన చికిత్స అందించేందుకు కృషి చేస్తామని,వారిపట్ల చులకన భావం ప్రదర్శించకుండా ప్రేమానురాగాలతో ప్రవర్తిస్తామని ఉపాధ్యాయుల చేత విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మల్లెలమడుగు అంగన్‌వాడీ టీచర్ గద్దల నాగమణి ఆశావర్కర్లు లక్ష్మి పూర్ణ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటు నమోదుకు నేడు తుదిగడువు

*అశ్వాపురం,ఫిబ్రవరి05,ప్రభాతవార్త.*
పట్టభద్రుల ఓటు నమోదుకు నేడు తుది గడువని,మండలంలోని పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. పట్టభద్రుల ఓటు నమోదుకు నేటితో గడువు ముగియనుండటంతో సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు.గతంలో ఓటుహక్కు కలిగివున్న వారు కూడా ఓటు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రషీద్ బీఎల్ఓలు పాల్గొన్నారు.



# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## -ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

జాతీయ స్థాయి రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సోమవారం ఆటోడ్రైవర్‌లకు, వాహనచోదకులకు భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై ఎం. శ్రీనివాస్ ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ .. డ్రైవర్‌లు రోడ్డు మీద తమ వాహనాలను వ్యతిరేక దిశలో నడిపి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. వాహనాన్ని నడిపే డ్రైవర్లు కంటి చూపుపై అశ్రద్ధ చూపవద్దని దగ్గర చూపు, దూరపు చూపు లోపాలు ఉంటే కంటి వైద్యులను సంప్రదించాలని కోరారు. డ్రైవర్‌లకు కంటి చూపు బాగా ఉంటేనే ప్రయాణికులను వారి గమ్యాలకు సురక్షితంగా చేర్చి, మీరు కూడా మీ కుటుంబాన్ని కలుసుకుని సంతోషంగా ఉంటారని తెలిపారు. డ్రైవర్‌లు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని వారు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే శిక్ష తప్పదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం 20 నుండి 30 సంవత్సరాల లోపు వారే అధిక శాతం మృతువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్దంగా వాహనాలను నడిపితే చట్టరీత్యా శిక్షణ తప్పవని హెచ్చరించారు. నిరంతరం జాతీయ రహదారిపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం, అతివేగం తగదని, వాహనాలు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరాలన్నారు. బైక్‌లపై వెళ్ళేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్, అదేవిధంగా కారు నడిపే సమయంలో సీల్డ్‌బెల్ట్ తప్పక ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సైలు వెంకన్న, శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశంలో ప్రశ్నల వర్షం కురిపించిన ఎంఎల్‌ఏ

## రాష్ట్రం ఏర్పాటు తర్వాత రివ్యూ

## సమావేశంలో మొట్టమొదటి ఎంఎల్‌ఏ

*దమ్మపేట రూరల్,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం చాలా ఆసక్తికరంగా మారింది. ఎంపిపి సోయం ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ హాజరయ్యారు. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటి సారిగా మండలస్థాయి సర్వసభ్య సమావేశానికి హాజరైన శాసనసభ్యులు జారె ఒక్కడే అని ఎంపిపి అన్నారు . అనంతరం సమావేశాన్ని నేరుగా ఎంఎల్‌ఏ అధ్యక్షత వహించి వివిద శాఖల అధికారులను కాల్‌ఫర్ చేశారు. ముందుగా ప్రజా పాలనలో అత్యంత కీలకమైన శాఖ వ్యవసాయ శాఖ ను తన నివేధిక సమర్పించాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా ఎన్ని ఎకరాలలో ఏఏ పంటలు సాగులో ఉన్నాయో..? వాటి పర్యవేక్షణ,..? పంటలపై రైతులకు కల్పించే అవగాహన..? ఏ ఎరువులు రైతులు వాడాలి..? ఎంత మోతాదుల్లో వాడుతున్నారు..? ఎరువులు ఎలా అందుతున్నాయి..?నకిలీ ఎరువులు ఏమైనా గుర్తించారా..? గుర్తిస్తే అవి ఎక్కడ..? ఎన్ని సార్లు ఎరువుల దుకాణాలు తనిఖీలు నిర్వహించారు. ..? పెర్టిలైజర్ షాపులకు అన్నింటికి అనుమతులు సక్రమంగా ఉన్నాయా..? లేవా..? అన్‌లైన్ పద్ధతిలోనే ఎరువులు విక్రయిస్తున్నారా..? లేక దొడ్డిదారిలో ఏదైనా గోల్‌మాల్ అవుతున్నాయా..? తదితర అంశాల గురించి దాదాపుగా అర్ధగంట సేపు గుక్కతిప్పకుండా ఎంఎల్‌ఏ ప్రశ్నించారు. దానికి జవాబుగా మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్ రెడ్డి సజావుగా తన నివేధికను సమర్పించారు. ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా మండలంలో వ్యవసాయ శాఖ పనితీరు స్పష్టంగా ఉందన్నారు. స్పందించిన ఎంఎల్‌ఏ రైతులవేధికల గురించి వాటి పనితీరుగురించి ప్రశ్నించారు. అక్కడక్కడ ఎఇవో లు అందుబాటులో ఉండటం లేదనే వార్తలు తన దృష్టికి వస్తున్నాయన్నారు. రైతువేధికల నిర్మాణానికి గత ప్రభుత్వం లో లక్షల రూపాయల నిధులు ఖర్చుచేసిందన్నారు. అవి ఇప్పుడు నిరుపయోగంగా ఫంక్షన్ హాల్ లాగా పనిచేస్తున్నాయన్నారు. ప్రతి వేధికలో ఒక డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసి తద్వారా రైతులకు పంటలపైన, అధిక దిగుబడులు సేకరణపైన , అత్యాధునిక వ్యవసాయ సాగులపైన డిజిటల్ క్లాస్‌లతో అవగాహన కల్పించాలని అన్నారు. అధనంగా కొన్ని సబ్‌సెంటర్లను కూడా ఏర్పాటు చేసి రైతులందరికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెండవ శాఖ ఆరోగ్య శాఖ ను తన నివేధిక ప్రవేశపెట్టాలని ఆదేశించారు. పట్వారిగూడెం, దమ్మపేట పిహెచ్‌సిలలో ప్రజలకు అందిస్తున్న పలు సేవల విషయంపై వైద్యులు నివేధిక అందించారు. అన్ని సక్రమంగానే జరుగుతున్నాయని వైద్యులు చెప్పిన దానిలో వాస్తవం లేదన్నారు. హెల్త్‌కేర్ పైన సరైన అవగాహన కల్పించడంలో వైధ్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎంఎల్‌ఏ అన్నారు. త్వరలోనే సబ్‌సెంటర్ల వారీగా వైద్య పరిక్షలు నిర్వహించడం లేదన్నారు. వైద్యానికి 50 లక్షల రూపాయలను ఎంఎల్‌ఏ జారె తన స్వంత నిధులనుండి అందించడానికి రంగం సిద్ధం చేశానన్నారు. ప్రజలకు కావాల్సింది ముఖ్యంగా వైధ్య సేవలని , అవి నిరుపేదలకు చాలా అవసరమని అన్నారు. అతి త్వరలోనే పట్వారిగూడెం వైధ్యశాలను కూడా 24 గంటల వైధ్యశాల గా అప్‌గ్రెడ్ చేయబోతున్నట్లు ఎంఎల్‌ఏ తెలిపారు. పల్లె గ్రామాలలో దోమల బెడద ఎక్కువగా ఉందని, రక్త హీనత ,తలసేమియా వ్యాధులతో బాధపడే రోగులను గుర్తించారా..? అని ప్రశ్నించారు. అందుకు సజావుగా సమాధానం రాకపోయేసరికి ఆయన కోపోద్రిక్తుడై వైధ్య సేవలు జీతాలతో ముడిపడి ఉండేవి కావని, ప్రజలకు వైద్యుడే దేవుడిలా కనిపిస్తారనే విషయాన్ని మరిచిపోకూడదన్నారు. తాను ఎంఎల్‌ఏ గా పదవిలోకి వచ్చిన రెండు నెలల్లోనే 1.72 లక్షల రూపాయల నిధులను ఎల్‌ఓసి ద్వారా మంజూరు చేయించానన్నారు. రోగులకు ఎల్‌ఓసి విధానంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి వైధ్యశాలలో నెలవారీగా సేవలు ఏమేమి చేశారో బ్లాక్ బోర్డు ద్వారా డిస్ప్లే చేయాలన్నారు. ప్రభుత్వ వైధ్యశాలలకు నియమిత పరిమితులు ఏవీ లేవని, బోర్డర్ లలో ఉన్న పంచాయితీలలో కూడా వైధ్యశాల పరిదితో సంబంధం లేకుండా దగ్గరలో ఉన్న వైద్యసిబ్బంధి తమ సేవలను అందించాలని ఆదేశించారు. మూడవ శాఖ ఆర్‌డబ్ల్యుఎస్ ను నివేధిక సమర్పించాలన్నారు. మిషన్ భగీరధ నీటిలో క్లోరినేషన్ సరిగ్గా చేయడం లేదన్నారు. క్లోరినేషన్‌కు ప్రతి పంచాయితీ పరిదిలో క్లోరినేషన్ కు సంబంధించిన మెటీరియల్ వృధాగా ఉంటుందన్నారు. ప్రతి వారానికి ఒక సారికూడా త్రాగునీటి ట్యాంకులను శుభ్రపరచడం లేదన్నారు. మిషన్ భగీరధ వచ్చిన తర్వాత బోర్‌వెల్స్ గానీ, మినీ హ్యాండ్ పంపులు గానీ, బావులు గానీ లేక పోవడంతో త్రాగునీటికి అప్పుడప్పుడు ఇబ్బంధులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతి నెలా మేజర్ పంచాయితీలో 5 నుండి 6 లక్షల వరకు నీటి మీటర్లకు విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నా మన్నారు. అదే మిషన్‌భగీరధ వాటర్ సక్రమంగా సకాలంలో అందుబాటులోకి వస్తే ఇబ్బంధులు ఉండవన్నారు.

ఎంఎల్‌ఏ పేరు మరిచిన ఎంఇవో :............సర్వసభ్య సమావేశానికి హాజరైన ముఖ్యఅతిధులు అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేరును మరిచి జారె వెంకటేశ్వరరావుగా మండల విధ్యాధికారి కీసరి లక్ష్మి సంభోధించారు. వెంటనే సరిదిద్దుకొని ఆదినారాయణ అంటూ మిగతా అధికారుల పేర్లు సంభోదించకుండా ఆయా శాఖల పేర్లతో నివేధిక అందించారు. విద్యావ్యవస్థ చాల మెరుగ్గా ఉందని ఎంఇవో తెలుపగా , లేదు లేదు.. ఎక్కడా కూడా సరైన విధంగా విద్యార్దులు పాఠశాలలకు రావడంలేదన్నారు. ఉపాధ్యాయ సిబ్బంధి కొరత చాలా పాఠవాలల్లో ఉందన్నారు. అధనపు తరగతి గదుల్లో కూర్చొనేంత విద్యార్దులు కూడా సక్రమంగా లేరన్నారు. మన ఊరు మనబడి ద్వారా పాఠశాలల్లో చాలా మౌలిక వసతులు కల్పించారని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్దులకు సక్రమంగా విధ్యను అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అక్కడక్కడ పాఠశాలల్లో తనిఖీలు కరువయ్యాయని ,మధ్యాహ్న భోజన సౌకర్యం పై కూడా కాస్తంత పర్యవేక్షణ చేపట్టాలన్నారు. హాజర్లు లేకుండానే ఎక్కువ మంది విద్యార్దులు ఉన్నట్లు హాజరు చూపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఇలా అన్ని శాఖల పట్ల అవగాహన కలిగిఉన్న శాసనసభ్యులు జారె ఆది నారాయణ అధికారులపై ప్రశ్నలతో సర్వసభ్య సమావేశాన్ని ఆసక్తికరంగా నిర్వహిం చారని అధికారులు , ప్రజా ప్రతినిధులు, నాయకులు చర్చించుకున్నారు. తహశీల్దార్ ముజాహిద్ పాషా, జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపిడివో నాగేశ్వరరావు, ఎంపిపి ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, ఎంపివో రామారావు, కోపరేటివ్ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, సర్పంచ్‌లు , ఎంపిటిసిలు, కార్యదర్శులు, పాల్గొన్నారు.




# ఇఫ్టులో చేరిన హమాలీ కార్మికులు

*ఇల్లందు,అర్బన్,ఫిబ్రవరి, ప్రభాతవార్త5:*



టీఆర్ఎస్ కేవి లో ఉన్న 45 మంది హమాలీ కార్మికులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,ఇఫ్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం సమక్షంలో సోమవారం ఇఫ్టూలో చేరారు. బిజేపి అధికారంలో వచ్చి పదేళ్ళ కావస్తున్న ఇప్పటి వరకు రైతాంగ కూలీలు,ఇతర వర్గాలకు చెందిన కూలీల, కార్మికులసమస్యలను పరిష్కరించటంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు.శ్రమకు తగిన ప్రతిఫలం దక్క హమాలీలు వారి కుటుంబాన్ని పోషించుకోలేక పోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు అరుణ, రాజు, వెంకన్న, బిచ్చా, బోస్, యాకుబ్‌షావాళి,వెకన్న,గురునాథం, సతీష్ రాజశేకర్, రాంబాబుసంపత్, రవిత సీతారాములు,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీఓఏ క్లబ్‌లో ఘనంగా బొమ్మల కోలువు

*ఇల్లందు,అర్బన్,ఫిభ్రవరి, ప్రబాతవార్త5:*



ఇల్లందు ఏరియా ఆఫీసర్స్ క్లబ్‌లో బొమ్మల కొలవు సేవా సమితి అధ్వర్యంలో సోమవారం సేవా సమితి అధ్యక్షురాలు మిన్ని ఆనంద్ అధ్వర్యంలోనిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డైరెక్టర్ సతిమని శారదా బలరామ్ పాల్గొన్నారు.సాంప్రదాయ బద్ధంగ, సందేశాత్మకమైన బొమ్మల కొలువును ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగ పలువు నృత్యలు చేసి అలరించారు.ఈ కార్యక్రమంలో కళ్యాణి, మధురవాణి, సుమ రామంచందర్,అంజలి,మణిమల్లయ్య,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సమ్మె వాల్‌పోస్టర్స్‌ఆవిష్కరణ

*ఇల్లందు,అర్బన్,ఫిభ్రవరి, ప్రబాతవార్త5:*



ఈ నెల 16న జేఏసీ అధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్స్‌ను సోమవారం ఆవిష్కరించారు.విజయవంతం చేయాలని కార్మిక జేఏసీ నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ,కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తు దేశ వ్యాపిత సమ్మెతో పాటు గ్రామీణ బంద్‌కు సైతం పిలుపునిచ్చామన్నారు.ఈ కార్యక్రమాలను విజయవంత చేయాలని కార్మికలోకానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యమ్రంలో జేఏసీ నాయకులుయాకుబ్‌షావళి,తాళ్ళూరి కృష్ణ, సారంగపాణి, రాసుద్దీన్, వెంకటనారయణ, పరుచూరి వెంకటేశ్వరరావు,శంకరయ్య,నబి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు చేరాలి





పని చేయని ఉద్యోగులపై చర్యలు

కలిసి ప్రజలకు సేవ చేద్దాం

సాధారణ సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే జారె

**దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు అందే విధంగా అధికారులు తమ పనిని మెరుగు పరుచుకోవాలని అశ్వారావుపేట ఎ మ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. సోమవారం దమ్మపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సోయం ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జారె హాజరైయ్యారు. ఈ సమావేశంలో పలు శాఖల పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య, విద్యుత్ శాఖలపై నివేదికలు వెల్లడిస్తున్న అధికారులపై ఎమ్మెల్యే జారె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నాకు రాజకీయ నాయకుడిగా గొప్ప అవకాశం కల్పించారని, వారికి సేవ చేసే అదృష్టం కల్పించినందుకు ఐదు సంవత్సరాలు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చే స్తానన్నారు. తనతోపాటు అ ధికారులు కూడా పని చేయాలని కోరారు. కష్ట పడి పని చేయని అధికారులు ఎవరైనా ఉంటే తను చర్యలు చేపట్టక ముందే వెళ్లిపోవచ్చని సూచించారు.దమ్మపేట, పట్వారిగూడెం పిహెచ్‌సీల పరిధిలోని థలసీమియా వ్యాధి గ్రస్తులను గుర్తించి పూర్తి రిపోర్టుతో తన వద్దకు రావాలని సూచించారు. థలసీమియా వ్యాది గ్రస్తులకు వైద్యం అందిస్తూ సత్ఫలితాలను రాబట్టాలని సూచించారు. వేసవి సమీపిస్తున్నందున భగీరథ నీరు అందని ప్రాంతాలకు త్రాగునీటి కొరత లేకుండా ప్రత్యామ్నాయంగా చర్యలు చేపట్టాలన్నారు. అ శ్వారావుపేట ఏజెన్సీ ప్రాంత కనుక ఉద్యోగులు తనతో సమన్వయమై ప ని చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రెవెన్యూశాఖల అధికారులు చూడాలని ఆయన ఆదేశించారు. ఉద్యోగులు సరైన రిపోర్టులు తయారు చేసుకొని తనను కలవాలని వాటిని పరిష్కరిద్దామని తెలిపారు. సమావేశ అనంతరం మండలంలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో మండల పరిషత్ కార్యాలయంలో వారిని సత్కరించారు. ఈ ఐదు సంవత్సరాలు వారు సేవలను కొనియాడుతూ వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి ఎమ్మెల్యే జారె ఆదినారాయణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, వైస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావు, తహసీల్దార్ ఎండి. ముజాహుద్దీన్, ఎంపిడివో నాగేశ్వరరావు, అన్నిశాఖల అధికారులు, అన్ని పంచాయతీల సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆరంభమైన వ్యవసాయ కళాశాల క్రీడా పోటీలు

హాజరైన 11 కళాశాలకు చెందిన 430 మంది విద్యార్థులు

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో సోమవారం అంతర్ కళాశాల క్రీడా, ఆటల పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రారంభ వేడుకకు ముఖ్య అతిథిగా డీన్ ఆఫ్ స్టూడెంట్ ఆఫైర్స్ జె సత్యనారాయణ, గౌరవ అతిథిగా జగదీష్, కళాశాల పూర్వ విద్యార్థి విశ్వవిద్యాలయ పరిశీలకులు జె సురేష్‌లు పాల్గొన్నారు. ముందుగా వివిధ కళాశాల నుండి వచ్చిన విద్యార్థులతో క్రీడాజ్యోతి వెలిగించి మార్చిఫాస్ట్ జరిపారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ నేటి యువత చదువుతో పాటు క్రీడా స్ఫూర్తితో ఉండాలని సూచించారు. ఆటల వలన ఆరోగ్యం శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉంటుందని అన్నారు. మేధాశక్తి పెంపుదలకు కూడా క్రీడలు దోహద పడతాయని అన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ హేమలత మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు క్రీడల్లో చురుగ్గా పాల్గొని బహుమతులు గెలుచుకోవాలన్నారు. కళాశాలలో గల వ్యవసాయ సాంకేతికతను తెలుసుకొని తమ చుట్టూ ఉన్న రైతాంగానికి తెలియజేయాలని సూచించారు. ఆత్మస్థైర్యం, కృషి పట్టుదలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం పలు పోటీలు జరగగా ఆద్యంతం ఆసక్తిగా సాగాయి. మొత్తం 11కళాశాలకు చెందిన 430 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేటలో సిపిఐ ప్రజాపంధా ఆధ్వర్యంలో నిరసన

ఖమ్మం పోలీస్ కమీషనర్ దిష్టిబొమ్మ దహనం



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ప్రజాపంధా నాయకులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రం అశ్వారావుపేటలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో కమీషనర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రజాపంధా రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, సిపై పుల్లయ్య తదితరులను రౌడీషీటర్స్ వా ఖ్యలు చేస్తూ అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించారు. గత 30ఏళ్ళుగా ప్రజా జీవితంలో ప్రజలే ప్రాణంగా తమ ఉన్నతమైన చదువులను వదులుకొని సమసమాజమే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుల పట్ల అలా మాట్లాడటం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంధా నాయకులు కంగాల కన్నయ్య, కంగాల వెంకటేష్, కుర్సం ఏసు, సోయం రాజులు, బండి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వీడ్కోలు వేడుకలో పాల్గొన్న ఎంపిపి

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొని సర్పంచ్ కలపాల దుర్గయ్యను, పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పంచాయతీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సిసి రోడ్లు, ఎమ్మెల్యే సహకారంతో మంచినీటి కొత్తబోరు తదితర అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సంధ్య జయభారతి, ఉప సర్పంచ్ పైడి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి తేజ, అశ్వారావుపేట పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, పేరాయిగూడెం కార్యదర్శి శ్రీరామమూర్తి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే జారెకు వినతి

**దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**



దమ్మపేట మేజర్ పంచాయతీకి రావాల్సిన మౌలిక సదుపాయాల గురించి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు దమ్మపేట వైస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావు పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం వితితిపత్రం అందజేశారు. మండల పరిషత్ కార్యా లయంలో నిర్వహించిన సాధారణ సర్వ సభ్య సమావేశంలో పాల్గొని మల్లిఖార్జునరావు మాట్లాడుతూ మండల కేంద్రంలోని జూని యర్ కళాశాల ఏర్పాటు చేయాలని, అలాగే కోర్టును ప్రారం భించాలని కోరారు. వీటితో పాటు మల్కారం రోడ్డులోగల స్మశాన వాటికి చుట్టూ కాంపౌండ్ వాల్ షెడ్ ఏర్పాటు చేయాలని, నెమలిపేట వద్ద వంతెన నిర్మాణం చేపట్టా లని, మండల పరిషత్ కార్యాలయ భవనం వర్షం వస్తే నీరు కారుతుందని, కొత్త భవన నిర్మాణం చేపట్టాలని, దమ్మపేట మోడల్ కాలనీ ఇళ్ల పై నుండి 11 కెవి వైర్లు ఉన్నందున వాటిని తొలగించాలని, అంగన్‌వాడీ కేంద్రాలకు సొత భవనాలు నిర్మించాలని, ఆర్టీసీ బస్సులు దమ్మపేట బస్టాండ్‌కు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయను కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు

## ప్రత్యేకాధికారులు ఆదర్శవంతంగా పనిచేయాలి.

**దమ్మపేట రూరల్,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** సర్పంచ్‌ల పదవీకాలం జనవరి 31తో ముగియడంతో ఫిబ్రవరి 2 వతేదీనుండి ఆయా గ్రామా ల్లో పంచాయితీలకు ప్రత్యేకాధికారుల పాలనా వ్యవస్థ ప్రారంభ మైందన్నారు. ప్రతి పంచాయితీలో నియమితులైన ప్రత్యేకాధికారులు తమ విధులను ఆదర్శ వంతంగా నిర్వహించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ కోరారు. ఈ సందర్బంగా మండలంలో ఉన్న 31 మంది సర్పంచ్‌లకు తమ పదవీ విరమణ సందర్బంగా జ్ఞాపికలను అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ పదవులు అనేవి వస్తుంటాయి..పోతుంటాయి.. కానీ మనకు ఇచ్చిన పదవీ కాలంలో ప్రజలకు మనం ఏవిధంగా క్షేత్రస్థాయిలో సేవలను అందించ గలిగామన్నదే ప్రధానం అన్నారు. గత పాలనలో 60శాతం గనుక అధికారుల పనితీరు ఉండిఉంటే దానికి 1శాతం పెంచి 61శాతం ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఇప్పటికే నియోజక వర్గ అభివృద్ధి పై సమగ్ర సమాచారం తనవద్ద ఉందని గతంకంటే కనీసం 70 నుండి 80 శాతం వరకు అభివృద్ధి చేసి చూపుతానని అన్నారు. అందుకు మన నియోజక వర్గం నుండి దాదాపుగా 342 మంది ఎన్ఆర్ఐ లు మనకు అందుబాటులో ఉండి వారి సేవలను వినియోగించుకోమని తరచు కోరుతున్నారని అన్నారు. మరొక అదృష్ట మేమంటే మన నియోజక వర్గ అభివృద్ధికి మన జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా, అతి దగ్గరగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు ఆశీర్వాదాలు ఈ నియోజకవర్గానికి ఉంటాయన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ప్రాంతంలో మనిటరింగ్ ఉంటుందని, ప్రతి రోజు అధికారులనుండి రివ్యూ చేస్తానని అన్నారు. ఎప్పుడు ఏ అధికారికి ఫోన్ చేస్తానో నాకే తెలియదని, అందుబాటులో లేని వారికి తప్పకుండా క్రమశిక్షణా చర్యలు ఉంటాయన్నారు. ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పట్ల కనీస జ్ఞానం ఉండాలన్నారు. నిర్లక్ష్యంగా ఉంటే అధికారులకే నష్టమన్నారు. కార్య31 పంచాయితీలలోని సర్పంచ్‌లు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొర్సా సాగర్ తో పాటుగా కార్యక్రమంలో నాయకులు యరగొర్ల రాధాకృష్ణ, రావు గంగాధరరావు, కక్కిరాల రమేష్,అత్తులూరి వెంకట రామారావు, పర్వతనేని ప్రసాద్, చామర్తి గోపిశాస్త్రి,వగడాల రాంబాబు, ఎర్రా వసంతరావు, కాసాని నాగప్రసాద్, చిన్నశెట్టి యుగంధర్, పెద్దబాబు,తదితరులు ఉన్నారు.



# ప్రజాపంథా నేతలపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

### పజా నేతల పట్ల కక్ష ధోరణిని ఖండించండి...

### సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్

**కారేపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, సీవై పుల్లయ్య తదితర నాయకులపై బనాయించిన అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడానికి నిరసిస్తూ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన కారేపల్లిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్‌వీ రాకేష్, డివిజన్ నాయకులు గుగులోత్ తేజలు మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా ఉన్న 3విప్లవ పార్టీలు సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా)గా ఏర్పడుతున్న సందర్భంగా మార్చి 3,4,5వ తేదీలలో ఖమ్మంలో జరగబోయే యూనిటీ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. గోడ రాతలు రాస్తున్న సందర్భంగా జరిగిన చిన్న ఘర్షణను ఆసరా చేసుకుని ఖమ్మం జిల్లా పోలీసులు ముఖ్యంగా ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఆదేశంతో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు ఆవుల అశోక్, సీవై పుల్లయ్య, జి అశోక్, తిమ్మిడి హన్మంతరావు, అరుణోదయ గద్దం లక్ష్మణ్,




నునావత్ శ్రీనులపై కేసు బనాయించి జైలుకు పంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా సీపీఎం నాయకులను రౌడీషీటర్లు అని నేర ప్రవృత్తి గలవారని ప్రకటించడం సరికాదని అన్నారు. అక్రమ కేసులను ఎత్తివేయాలని, లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల నాయకులు బిక్షసాని భాస్కర్, పుల్లకాని సత్తిరెడ్డి, సురపాక అనసూర్య గుమ్మడి జరోజిని, తాటి పాపారావు, రావుల నాగేశ్వరరావు, కొయ్యల శ్రీను, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన

**వైరా, ఫిబ్రవరి05,ప్రభాతవార్త:** వైరాలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు వైఖరి నిరసిస్తూ సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, సివై.పుల్లయ్య రౌడీషిటర్స్ అని ప్రకటిస్తూ అరెస్ట్ చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు సిగ్గుచేటని విమర్శించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ప్రజా జీవితంలో ప్రజలే ప్రాణంగా తమ ఉన్నతమైన చదువులు వదులుకొని నవసమాజమే ధ్యేయంగా సిపిఐ ఎంఎల్ , మాస్‌లైన్‌లో ఈ వ్యవస్థ మార్పు కోసం నిరంతరం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్నటువంటి ఆవుల అశోక్, బండి పుల్లయ్య మరి కొంతమంది నాయకులను కావాలని అక్రమ కేసులు బనాయించి పోలీస్ కమిషనర్ మాట్లాడటం చాలా దుర్మార్గమైందని దీనిని ప్రజస్వామికవాదులు ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కంకణాల అర్జున్‌రావు, సిపిఐ ఎంఎల్




మాస్ లైన్ వైరా డివిజన్ కార్యవర్గ సభ్యులు యలదండి బాబు, పాశం అప్పారావు, కుదురుపాక దర్గయ్య, బండారు భద్రయ్య, షేక్ జాని, ఐఎఫ్‌టియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసరావు, పివోడబ్ల్యు వైరా డివిజన్ కార్యదర్శి నునావత్ నీల, వైరా మండల కార్యవర్గ సభ్యులు, బర్ల ప్రతాప్ పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలి

### యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవికుమార్

వైరా, ఫిబ్రవరి05,ప్రభాతవార్త: వైరా నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలను యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవి, ఉపాధ్యాయ సంఘం నాయకులు పరిశీలించారు. చావా రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని అన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పేద, మధ్యతరగతి కుటుంబానికి చెందినవారని అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, దానిని వెంటనే సమస్య పరిష్కరించేందుకు మెగా డీఎస్సీని ప్రకటించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల డిఏను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. మన ఊరు మన బడి పాఠశాలల్లో మౌళిక వసతుల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయించాలని కోరారు. ఉపాధ్యాయుల



పదోన్నతులు బదిలీలు సమస్య పరిష్కరించాలని, మధ్యాహ్న భోజనం కార్మికులకు బిల్లులు వెంటనే చెల్లించాలని, వేతనాలను పెంచాలని కోరారు. విద్యార్థులకు ఇచ్చే పైకం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు మండల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైరా మండలంలో పలు గ్రామాల్లో పర్యటించిన బానోతు మదన్‌లాల్

**వైరా, ఫిబ్రవరి05,ప్రభాతవార్త:** వైరా మండలంలో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి, వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ విప్పలమడక, లింగన్నపాలెం, గరికపాడు, కొండకొడిమ, రెబ్బవరం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురిని మదన్‌లాల్ పరామర్శించారు. విప్పలమడక గ్రామంలో ఇటీవల మరణించిన అక్కిశెట్టి క్రిష్ణయ్య ఇంటికి వెళ్లి చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం ఆయన కొడుకు ఏబిఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజను పరామర్శించారు. లింగన్నపాలెం గ్రామంలో వరలక్ష్మి దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళి అర్పించారు. గరికపాడు గ్రామంలో ఇటీవల కాలు సర్జరీ చేయించుకున్న సంగీతపు వెంకటేశ్వర్లు, కంటి ఆపరేషన్ చేయించుకున్న బిల్లా నర్సింహారావును పరామర్శించారు. గ్రామ మాజీ సర్పంచ్ ఏలీషా సనానమన కార్యక్రమంలో పాల్గొన్నారు. రెబ్బవరం గ్రామంలో వల్లభి వెంకటేశ్వర్లు ఇటీవల మరణించారు. ఆయన ఇంటికి వెళ్లి వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళి అర్పించారు. కొండకొడిమ గ్రామంలో మోదుగు నవీన్ ఇంట్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న మదన్‌లాల్ నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలో పుట్టా పుల్లయ్య, మెచర్ల సైదులు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వైరా బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మద్దెల రవి, మాదినేని ప్రసాద్, వైరా మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సింగవరపు నరేష్, మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, గుజ్జర్లపూడి దేవరాజు, ముత్తమాల విజయరాజు, పారుపల్లి నాగం, మేడా శ్రీను, ఆకుల రాజు, ధర్మపురి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# అక్కిశెట్టి క్రిష్ణయ్యకు నివాళులు అర్పించిన బానోతు మదన్‌లాల్

**వైరా, ఫిబ్రవరి05,ప్రభాతవార్త:**



వైరా మండలం విప్పలమడక గ్రామానికి చెందిన ఏబిఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజ తండ్రి అక్కిశెట్టి క్రిష్ణయ్య అనారోగ్యంతో ఇటీవలే మరణించిన విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి, వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ విప్పలమడక వెళ్లి కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మాదినేని ప్రసాద్, పారుపల్లి నాగం మేడా రాంబాబు, ముత్తమాల విజయరాజు, అక్కిశెట్టి వెంకటేశ్వర్లు, అక్కిశెట్టి మురళి, అప్పం సురేష్, దేవరాజు, మేడా శ్రీను, వెంకటరత్నం, యడ్లపల్లి అర్జున్‌రావు, ఇరిగినేని జగ్గయ్య, డబ్బూరి నర్సింహారావు, తాండ్ర రాము, ఇమ్మడి అర్జున్‌రావు, అక్కిశెట్టి వెంకయ్య, అక్కిశెట్టి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# గొడుగు వితరణ

**వైరా, ఫిబ్రవరి05,ప్రభాతవార్త:**



లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ నందు రోడ్డు ప్రక్కన నాలుగు చక్రాలు బండిపై కొబ్బరికాయలు అమ్ముకుంటూ ఎండ నుండి కాపాడుకోవడానికి సరైన సామాగ్రిని, వసతి లేక ఇబ్బందిపడుతున్న వీధి వ్యాపారి సురభి మల్లేశ్వరరావు పరిస్థితి తెలుసుకొని వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 నంబూరు మధుసూదన్‌రావు సహకారంతో ఎండ నుండి కాపాడుకునేందుకు వ్యాపారం కొనసాగించేందుకు గాను లయన్స్‌క్లబ్ వారు ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, రాయపూడి వెంకటేష్, పెనుగొండ రిషివర్ధ తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది

**అడ్డగూడూరు ప్రభాతవార్త:** మోసపూర్తి హామీలతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అమలు కాని హామీలు నోటికొచ్చిన మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగడుతామన్నారు. అప్పుడే కరెంట్, నీటి కష్టాలు ప్రారంభమయ్యాయని దుయ్యబట్టారు. రైతులకు రైతుబంధు పడలేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆడబిడ్డలు కొట్టుకునే పరిస్థితి రాగా, ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని పేర్కొన్నారు.

# సింగరేణిలో అత్యధిక బొగ్గు ఉత్పత్తి చేస్తున్న జేవీఆర్ ఓసి

**సత్తుపల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త**

తెలంగాణాలో సింగరేణిలో 11 ఏరియాల్లో అత్యధికంగా సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గనిలో అత్యధికంగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ లక్ష్యాలను అధిగమిస్తుంది. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆధ్వర్యంలో జేవీఆర్ ఓసీ నందు సోమవారం మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ సమావేశం నిర్వహించింది. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ ఆదేశానుసారం ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలెం రాజు హాజరై మాట్లాడుతూ సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగ దారులకు అందించేందుకు ప్రతి ఒక్కరు నిర్దేశించిన లక్ష్యాన్ని సమర్థవంతంగా కృషి చేయాలని ఆయన సూచించారు. 11 ఏరియాల్లో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని జేవీఆర్ ఓసీ నందు సోమవారం ఈ టీమ్ సమావేశం



ఏర్పాటు చేసినట్లు షాలెం రాజు అన్నారు. సింగరేణి సంస్థలోనే మన జేవీఆర్ ఓసీ అత్యధిక బొగ్గు ఉత్పత్తి చేస్తున్నందుకు మనం గర్వ పడాలని, మన సంస్థ మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితి గతులను తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు అంకిత భావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాకతలను పెంచుతూ సంస్థను ముందుకు తీసుకెళదామని జీఎం పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో డిజీఎం (ఐఈడి) ఎస్.యోహాన్, జేవీఆర్ ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్. వెంకటాచారి, ఏజీఎం ఫైనాన్స్ కె.సు మలత, ప్రాజెక్టు ఇంజనీర్ లక్ష్మణమూర్తి, మేనే జర్ నర్సింహరావు, రక్షణ అధికారి రాందాస్, సంక్షేమ అధికారి దేవదాస్, ఉద్యోగులు, సూపర్ వైజర్లు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.






## నేషనల్ కరాటేలో వోవరాల్ ఛాంపియన్ సాధించిన "డిఏవి" విద్యార్థులు

**సత్తుపల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:**

శ్రీకాంత్ మెమోరియల్ కరాటే చాంపియన్ పిట్ పునకోసి పోటోకాన్స్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఇండియా వారి ఆధ్వర్యంలో 11వ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ ఈనెల 4వ తేదీన వివం బంజర్‌లో మాస్టర్ శ్రీకాంత్ శిష్యులచే నిర్వహించగా సత్తుపల్లి మండలం, బి గంగారం సాయిస్ఫూర్తి డిఏవి స్కూల్ విద్యార్థులు విజయఢంకా మ్రోగించారు. ప్రధానోపాధ్యాయులు తనకు శేషసాయిశ్రీ తెలిపిన వివరాల ప్రకారం ... కటాస్పారింగ్ విభాగాలో 3 వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులు 80 మంది పాల్గొనగా 25 స్వర్ణ పతకాలు, 13 రజిత పతకాలు , 30 కాంస్య పతకాలు సాధించగా, మొత్తం 68 పతకాలను సాధించి ఓవరాల్ చాంపియన్ షిప్ ట్రోపి సాధించారని విద్యార్థులను శేషసాయిశ్రీ అభినందించారు. విద్యార్థులను కరాటే మాస్టర్ ఆర్. బాలకృష్ణను సాయిస్ఫూర్తి గౌవర చైర్మన్, రాజ్య సభ సభ్యులు డా.బండి పార్థసారథిరెడ్డి, డిఏవి తెలంగాణ జోన్ సిఅండిడి రీజనల్ ఆఫీసర్ వివిఎస్‌కె శేషాద్రి, సాయిస్ఫూర్తి డిఏవి స్కూల్ చైర్మన్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ బండి అన్విద, సాయి స్ఫూర్తి క ళాశాల డైరెక్టర్ డా. సిహెచ్. విజయ్ కుమార్‌లు అభినందించారు.



## కార్మికుల సమస్యల కోసం శ్రమించే నాయకుడు రజాక్

**సత్తుపల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త**

సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే సైనికుడు ఎండి. రజాక్ అని ఆయన సేవలను గుర్తించి కొత్తగూడెం ఏరియా ఐఎన్ టియుసి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనందుకు కిష్టారం ఓసీలోని ఉద్యోగులు సోమవారం స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టి యుసి నాయకులు రామ్ సాగర్, అఫ్రోజ్, శ్రీని వాస్, రాజశేఖర్, బాలయోగి, నజీర, మురళీ కృష్ణ, నరేష్, గోపాల్ స్వామి, సుధాకర్, ఉద్యో గులు ప్రకాష్, సలీమ్, శంకర్, లక్ష్మణ్,డిఎల్ఆర్ ఉద్యో గులు పాల్గొని ఎండి రజాక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి



**పెనుబల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

పెనుబల్లి మండలంలో దాబా, రెస్టారెంట్లు నిర్వహిస్తున్న యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సత్తుపల్లి రూరల్ సిఐ ఎన్. వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మండలంలోని దాబా, రెస్టారెంట్ల యజమానులకు పోలీస్‌స్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాబా, రెస్టారెంట్లలో తప్పనిసరిగా సీసీ కెమె రాలు ఏర్పాట్లు చేసుకుని, ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా చూసు కోవాలని సూచించారు. ఒక వారం వ్యవధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, లేని పక్షంలో వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది రెస్టారెంట్, దాబా యజమానులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఆదర్శ పాలన అందించిన సర్పంచ్‌లు



**మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**సత్తుపల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త**

గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో పంచాయతీ సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్‌లో స్థిర స్థాయిగా నిలిచిపోతాయని పంచాయతీల్లో ఐదు సంవత్సరాలు ఆదర్శ పాలన అ ందించారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి మండలంలోని పదవికాలం పూర్తయిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను మండలంలోని గంగారం గ్రామంలో వాసు గార్డెన్ నందు సోమవారం వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. సన్మానం అనంతరం జరిగిన కార్యక్రమంలో సండ్ర మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలన పంచాయతీ రాజ్ చట్టం ద్వారా పంచాయతీల్లో ప్రగతి, వైకుంఠ దామాలు, రైతు వేదికలు, పల్లె దవఖానాలు తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి పంచాయతీల్లో రూపు రేఖలు మార్చారని, గ్రామాల అ భివృద్ధిలో సర్పంచ్‌లకు నాడు పెద్ద పీఠ వేసి గౌరవించి ందని ఈ సందర్భంగా సండ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందపాటి శ్రీనివాసరెడ్డి, పాకలగూడెం, సదాశివుని పాలెం, గౌరిగూడెం, కాకర్లపల్లి, నారాయణపురం, బుగ్గపాడు, రామగోవిం దాపురం సర్పంచ్‌లు దుగ్గిరాల వాణిరవి,తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, కంచర్ల రామాదేవి, దేశిరెడ్డి రంగారెడ్డి, కారం జయేందర్‌రావు, శ్రీనివాసరావు తదితర సర్పంచ్‌లను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ నాయకులు ఎస్. హరికృష్ణారెడ్డి, ఎస్‌కె. రఫి, మాధురి మధు, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వర్‌రావు, జెడ్పిటిక్ కె. రామారావు, పలువురు బీఆర్ఎస్ నాయకులు , కౌన్సిలర్లు షేక్. చాంద్‌పాషా, అనీల్, రఘు తదితరులు పాల్గొనాన్నారు.

## ఉపాధి హామీ ప్రజా వేదిక తనిఖీ మండల సభ



**కల్లూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

కల్లూరు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో సోమవారం 15వ ఉపాధి హామీ ప్రజా వేదిక తనిఖీ మండల సభ నిర్వహించారు. ఈ సభలో ది. 1.12.2021 నుండి ది. 31.3.2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనులలో భాగంగా రూ. 8 కోట్లకు గ్రామ స్థాయి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా మండల స్థాయి తనిఖీ జరిగింది. ఈ తనిఖీలలో భాగంగా ఎస్ఆర్పీలు, డిఆర్పీలు గ్రామ స్థాయి తనిఖీలు బృందం గ్రామాలలో క్షేత్రస్థాయిలో కూలీల వద్ద నుంచి సమాచారం తీసుకుని తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో భాగంగా మస్టర్లలో తప్పులు, ఒకరికి బదులు ఒకరు పనులు రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం పర్యవేక్షణ లేకపోవడంతో మొక్కలు చనిపోవడం, అధికారుల సంతకాలు లేకపోవడం, బాధ్యతలలో నిర్లక్ష్యం వహించడం లాంటివి తప్పుల తడకలు ఉండటం అనేది బహిర్గతం కావడంతో వారి వద్ద నుంచి ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శుల నుంచి రూ. 75 వేల జరిమానాలు, రికవరీలు, తనిఖీలలో తేలాయని అదనపు పిడి శిరీష బాధ్యులపై చర్యలకు సిద్ధమన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్, రమేష్, ఏపిఓ హెమమాలిని, తనిఖీ అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన సండ్ర

**పెనుబల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**





మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామానికి చెందిన జెన్నారెడ్డి నరసింహారెడ్డి భార్య విజయ ఇటీవల కాలంలో అస్వస్థతకు గురై హైద్రాబాద్‌లోని అపోలో హస్పటల్‌లో చికిత్స పొంది ఇంటికి తిరిగి రాగా విషయం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే పెనుబల్లికి చెందిన తూర్పు వీధి బీఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్ చిల్లపల్లి పద్మావతి ఛాతి నొప్పితో మృతిచెందగా వారి కుటుంబాన్ని సందర్శించి, ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. అలాగే మండలంలోని పార్థసారథిపురం గ్రామానికి చెందిన షేక్ ఆరిఫ్ పాషా (22) మృతిచెందగా వారి కుటుంబాన్ని సండ్ర పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, భూక్య ప్రసాద్, లక్కినేని వినీల్, సిడిసి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, జెట్పీటిసి మోహన్‌రావు, చెక్కిలాల లక్ష్మణరావు, కోటగిరి సుధాకర్‌బాబు, మాజీ సర్పంచ్ తావూ నాయక్, వేముల నరసింహారావు, కోటా ప్రభాకర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మల్లెల శ్రీనివాసరావు, మల్లెల సతీష్, గోదా శ్రీనివాసరావు, బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ చంద్రశేఖర్ మరకాల చంటి పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**కామేపల్లి, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):**

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ (వర్ల ఫిల్లింగ్ స్టేషన్)ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనయ్య సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఊట్కూరు గ్రామానికి చెందిన వర్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ కు ఎమ్మెల్యే పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... అందుబాటులో వాహనదారుల సౌకర్యార్థం పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయటం హర్షనీయమన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. వాహన వినియోగదారులు అందుబాటులో నెలకొల్పిన పెట్రోల్, డీజిల్ బంకును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు ఏపూరి బ్రహ్మం తదితరులను శాలువా కప్పి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. తొలుత సాంప్రదాయబద్ధంగా ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక అధికారి వర్ల పాపయ్య, నిర్వాహకులు వర్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకుల షేక్ ఫత్తే మహమ్మద్, మాజీ సర్పంచ్ జరపల భగవాన్, మండల కాంగ్రెస్



అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, నల్లమోతు వెంకటనర్సయ్య, శీలపాక ఆనందం, వర్ల ప్రసాద్, బానోత్ నర్సింహనాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జున్, పాటిబండ్ల ప్రసాద్, ఎంఎస్ఎస్, భూక్యా నాగేంద్రబాబు నాయక్, బి.నాగరాజు, మాజీ ఎంపీటీసీ భట్టు శంకర్ నాయక్, హట్కర్ శంకర్, కొనకంచి శంకర్ రావు, చిలుముల ముత్తయ్య, కేశగాని ప్రసాద్, రాము తదితరులు పాల్గొన్నారు.




## జూనియర్ కళాశాలల గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత ఇవ్వాలి

**కామేపల్లి, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 1654మంది గెస్ట్ లెక్చరర్లకు వెంటనే ఉద్యోగ భద్రత ఇవ్వాలని గెస్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర నాయకులు ఎండి రషీద్ కోరారు. సోమవారం కామేపల్లిలో నిర్వహించిన గెస్ట్ లెక్చరర్ల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత 10సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లు చాలీచాలనీ జీతాలతో రెగ్యులర్, కాంట్రాక్ట లెక్చరర్లతో సమానంగా పనిచేస్తూ సంవత్సరంలో 7,8నెలల జీతం మాత్రమే తీసుకుంటున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గెస్ట్ లెక్చరర్ కి ఉద్యోగ భద్రత ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించి రోడ్డున పడేసిందన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వ గోడును విని ఎన్నికల ముందు పార్టీ మానిఫెస్టోలో మాకు ఉద్యోగ భద్రత ఇస్తామని హామీ ఇచ్చిందని అతి త్వరగా ఇచ్చిన హామీని కోర్టు ఉత్తర్వుల మేరకు గెస్ట్ జూనియర్ లెక్చరర్స్ కు ఉద్యోగ భద్రత ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో గెస్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర నాయకులు ఎం.లాలయ్య, ఎస్.కె కౌసార్ సుల్తానా, ఎల్.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బాణాపురంలో సర్పంచ్ ఉప సర్పంచ్, పాలకవర్గం పదవి విరమణ

**ముదిగొండ, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త):**

ముదిగొండ మండల పరిధిలోని బాణాపురం గ్రామంలో 5సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సర్పంచ్ ఆవుల లక్ష్మారామ, ఉప సర్పంచ్ చింతకాయల రామారావు, వార్డు సభ్యులు పాలకవర్గ పదవి విరమణ క్యాక్రమం ఆవుల అమ్మిరెడ్డి ఫంక్షన్ హాల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆవుల లక్ష్మారమ్మను గ్రామపంచాయితీ పాలకవర్గాన్ని అధికారులు, నాయకులు గ్రామ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ ఆవుల లక్ష్మారమ్మ మాట్లాడుతూ.... 2019 పంచాయితీ సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించినప్పటి నుండి పదవి విరమణ వరకు ప్రజా సేవలో ఉండి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉన్నానని ప్రజల సహకారంతో పాలకవర్గం అండదండలతో గ్రామాన్ని అభివృద్ధి దశలో ఉంచానని ప్రభుత్వ ఆదేశానుసారం పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు, క్రీడా ప్రాంగణం, అంతర్గత సీసీ రోడ్లు, ఇలా అనేక రకాల అభివృద్ధి పనులు నా హాయాంలో జరగడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సమావేశం అనంతరం గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ చింతకాయల రామారావు మాట్లాడుతూ.... దేశాన్ని వణికిస్తున్న కరోనా సమయంలో గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ తోటి మనుషులు సైతం దగ్గరకు రాని సమయంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలు భయభ్రాంతులకు గురి



కాకుండా అందరికీ ధైర్యం చెప్తూ చనిపోయినవారి అంత్యక్రియలు సైతం దగ్గరుండి పంచాయితీ సిబ్బంది చేసిన సేవలను కొనియాడారు. గ్రామ పంచాయితీ సిబ్బందికి, సర్పంచ్ కి గ్రామ ప్రజలందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో సూర్యనారాయణ, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, సెక్రటరీ నాగమణి, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, ప్రేమ్ కుమార్, 12మంది వార్డు సభ్యులు, మండల అధికారులు, రాజకీయ నాయకులు , గ్రామ ప్రజలు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ వారి విన్నపం

**ముదిగొండ, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త):**



గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200ల యూనిట్లు ఉచితంగా పొందుటకు గాను విద్యుత్ వినియోగదారులు ఈ నెల 6న మీ ఇంటి వద్దకు వచ్చు మీటర్ రీడరు (బిల్లు కొట్టే వారికి) మీ యొక్క తెల్లరేషన్ కార్డు (బియ్యం కార్డు) ఆధార్ కార్డును చూపించి మీ యొక్క సర్వీస్ నెంబర్ కు అనుసంధానం చేయుటకు సహకరించి ప్రభుత్వ పథకం ద్వారా లబ్ది పొందాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేశారు.

# పిఎస్సార్ సెంటర్ లో రాస్తారోకో, ధర్నా

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త):**




సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు ఆవుల అశోక్, సిహై పుల్లయ్య, తిమ్మిడి హనుమంతరావుల పైన ఖమ్మం సిపి అక్రమంగా కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై ఖమ్మం సిపి దిష్టిబొమ్మను వారు దగ్ధం చేసారు. పోలీసులు అక్రమంగా కేసులు పెట్టడాన్ని వారు తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేసారు. పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు రేపాకుల శివలింగం, సిపిఐఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి చిర్ర బిక్ష ం, నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, షకిలా తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### కరూర్ వైశ్యా బ్యాంక్ మేనేజర్లు

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 05, (ప్రభాతవార్త)**




మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కరూర్ వైశ్యా బ్యాంక్, టి.వెంకట సుబ్బారావు, దిలీప్ రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) ద్వారా, మై పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణా కేంద్రాన్ని ఉపయోగించుకుని ఆర్థిక, అభివృద్ధి చెందాలని మహిళలకు సూచించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకురాలు మై పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఫౌండర్ మాదిరెడ్డి శ్రీదేవి మాట్లాడుతూ కుట్టు శిక్షణలు మెళకువలు, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో సోధం చంద్రిక, బొల్లగాని హేమలత, మాలతి, నాగమణి, మేకపోతుల భాగ్యమ్మ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటుడు పృథ్విని సన్మానించిన నేతలు

**కారేపల్లి, ఫిబ్రవరి 5, (ప్రభాతవార్త):**

ప్రముఖ సినీ నటుడు పృథ్వి సోమవారం కారేపల్లి వచ్చిన సందర్భంగా పలువురు కలిసి శాలువాతోఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పని పైన ఈ ప్రాంతానికి విచ్చేసిన సినీ నటుడు పృథ్వి వయా కారేపల్లి ద్వారా ప్రయాణిస్తున్న క్రమంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద యువకులు కలిశారు. నటుడు పృథ్వి యువకుల యోగక్షేమాల ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గణితి నారాయణ, ఆచర్ల రాములు, మండల కాంగ్రెస్ మైనార్టీ సంఘం అధ్యక్షులు ఎస్ కె తాజుద్దీన్, కో ఆప్షన్ సభ్యులు ఎండి అనిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఈవీఎం యంత్రాల ఎఫ్ఎల్సీ నిర్వహిస్తున్నాం

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**



కొత్తగూడెం, ఫిబ్రవరి 5 – ప్రభాతవార్త: పారదర్శకంగా ఈవీఎం యంత్రాల ఎఫ్ఎల్సీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. సోమవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణం, లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఉన్న స్ట్రాంగ్‌రూమ్, ఈవీఎం, వీవీప్యాట్ గోదామును ఆమె పరిశీలించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 5 నుంచి 15వ తేదీ వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వీడియో గ్రఫీ, సీసీ కెమేరాల మధ్య ఎఫ్ఎల్సీ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈవీఎం యంత్రాలను ఎఫ్ఎల్సీ ఈసీఐఎల్ ఇంజనీర్ల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఆర్డీవో కారానయలయంలో ఈవీఎం యంత్రాల ఎఫ్ఎల్సీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. భారత ఎన్నికల సంఘం మన జిల్లాకు 1588 బ్యాలెట్ యూనిట్లు, 1424 కంట్రోల్ యూనిట్లు, 1633 వీవీప్యాట్ యంత్రాలు కేటాయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఎన్నికల విభాగం తహసీల్దార్ దారా ప్రసాద్, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, నాయబ్ తహసీల్దార్ రంగా ప్రసాద్, ఈసీఐఎల్ ఇంజనీర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.





## ఈవిఎంలను తనిఖీ చేసిన కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో సోమవారం నుండి పారదర్శకంగా ఈవిఎం యంత్రాల మొదటిస్థాయి తనిఖీలు ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఈవిఎం గోడౌన్ వద్ద ఈవిఎం యంత్రాలఅ ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల నిర్వణకు ఈవిఎంలు సిద్ధం కొరకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాకు వచ్చిన 3794బ్యాలెట్ యూనిట్లు 1920కంట్రోల యూనిట్లు, 2263 వివి ప్యాట్ యంత్రాల పనితీరు పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈవిఎంల ఎఫ్ఎల్సి పై 3రోజుల క్రితమే అన్ని రాజకీయ పక్షాలకు సమాచారం అందించామని తెలిపారు. సోమవారం నుండి ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 7గంటల వరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా ప్రక్రియ చేపట్టడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్‌నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఖమ్మం, కల్లూరు ఆర్డీవోలు జి గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసీ రాజేశ్వరి, తహాశీల్దార్‌లు , కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి శ్రీనివాసన, బీజేపీ పార్టీ ప్రతినిధి జీఎస్ఆర్ఏ విద్యాసాగర్, సీపీఐ (ఎం) పార్టీ ప్రతినిధులు పున్నయ్య, ఆర్ ప్రకాస్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ప్రాన్సిస్, టీడీపీ పార్టీ ప్రతినిదులు వాసిరెడ్డి రామనాథం, కె కరుణాకర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

**గ్రీవెన్స్ డేకు విశేష స్పందన**



ఖమ్మం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులు సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులను సోమవారం ఆదేశించారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రీవెన్స్ డేలో పలు సమస్యలకు సంబంధించి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిష్కార స్వభావం కలిగిన భూ సమస్యలను జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కరించారు. ముదిగొండ మండలం ఖానాపురం గ్రామంకు చెందిన జాలాది శ్రీను తనకు సర్వే నెం. 11/7లో విస్తీర్ణం 0.30కుంటలు మిస్సింగ్ సర్వే నెం. ఉన్నందున దరఖాస్తు చేయగా, ధరఖాస్తు దారుడ ఐపీబీ పొందియున్నందున దరఖాస్తును సోమవారం ఆమోదించి, తక్షణ పరిష్కారం గావించనైనది. ఖమ్మం నగరం 1వ డివిజన్ కైకొండయిగూవెంకు చెందిన నిమ్మరబోయిన రాములమ్మ తన భర్త 2019లో చనిపోయినాదని తాను వితంతు ఫించను కొరకు ధరఖాస్తు చేయడం జరిగినదని, ఇప్పటి వరకు తనకు ఫించను మంజూరు కాలేదని వితంతు ఫించను మంజూరు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. కూసుమంచి మండలం జుజ్జుల్‌రావుపేట గ్రామ ంకు చెందిన చాట్ల నాగేశ్వరరావు తాను మాదిగ కులమునకు చెందిన వికలాంగుడని తాను చెప్పుల షాపు కొరకు 2021 సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్‌లో లోన్‌కు దరఖాస్తు సమర్పించడం జరిగినదని అట్టిలోన్‌ను మంజూరు చేయించగలరని సమర్పించిన ధరఖాస్తును చింతకాని మండలం తమ్మినేనిపాలెంకు చెందిన కొమ్ము రవి తాను దళితబంధు పథకం క్రింద మొదటి విడతగా గేదల యూనిట్‌ను ఎంచ ుకోవడం జరిగినదని మంజూరు అయినవని, 2వ విడతగా గొర్రెల యూనిట్‌ను ఎంచుకోవడం జరిగినదని, అది ఇంత వరకు అందలేదని, తనకు ెు2వ విడతగా గొర్రెలను మంజూరు చేయించగలరిన సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఈడి ఎస్సీ కార్పొరేషన్‌ను ఆదేశించినారు. ఖమ్మం నగరం 20వ డివిజన్‌కు చెందిన పగిడిపల్లి నాగేశ్వరరావు తాను రజకుడినని తనకు ఉచితంగా ఇచ్చిన విద్యుత్ మీటర్‌ను ఆకారణంగా తొలగించడం జరిగినదని, అట్టి విద్యుత్ మీటరును పునరుద్దరింప చేయగలరని సమర్పించిన ధరఖాస్తును తగు చర్య నిమిత్తం విద్యుత్ శాఖ ఎస్ఇకి సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్తానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారి జి గణేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు భద్రతగా భరోసా కేంద్రం

**- పోక్సో చట్టంలోని కేసులు పకడ్బందీ**

**- మహిళల్ని అక్కున చేర్చుకోవాలి**

**- ప్రభుత్వ పరిహారం చెల్లింపులో చొరవ**

**- జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్‌దత్**

క్రైమ్ ఖమ్మం, ఫిబ్రవరి 05:



బాధితులకు భద్రతగా భరోసా కేంద్రం అండగా నిలుస్తుందని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. సోమవారం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న భరోసా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. లైంగిక దాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటినుండి కేసు ట్రయల్‌కు వచ్చేవరకు పరిహారం ఇప్పించేవరకు భరోసా కేంద్రం బాధ్యత తీసుకోవాలన్నారు. పోక్సో చట్టంలోని కేసులు పకడ్బందీగా నిర్వహిస్తూ బాధిత మహిళలను అక్కున చేర్చుకొని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి, పోలీసులు న్యాయసహాయం చేయాలన్నారు. ప్రభుత్వ పరిహారం చెల్లింపులో చొరవ తీసుకోవడంతోపాటు బాధితులకు త్వరితగతిన చేరువచేయాలన్న లక్ష్యంతో భరోసా కేంద్రం పనిచేస్తుందన్నారు. బాధితులను సందర్శించినప్పుడు ఎవరిపరిధిలో వారు పనిచేస్తే సత్వర న్యాయానికి కృషి చేయాల్సిన ఆవశ్యకత వుందన్నారు. వీటితో పాటు భరోసా కేంద్రాలు బాధితులకు నైపుణ్యాలు నేర్పించి వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు. అందుబాటులో వున్నటువంటి లీగల్, మెడికల్ చిన్నారులు, కౌన్సిలింగ్ గదులు, స్టేట్‌మెంట్ రికార్డు, సమావేశ గదులను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో సిసిఆర్‌బి ఎసిపి పివి గణశ్, సిఐ ఎన్ అంజలి, ఎస్ఐ స్రవంత్‌రెడ్డి పాల్గొన్నారు.